# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 03, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## 6తో ముగియనున్న ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ

విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్




3వ పేజీలో...

## ఖమ్మం సీటు.. యమ హాట్

### కాంగ్రెస్ ఎంపీ సీటు కోసం పోటాపోటీ

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** ఖమ్మం హస్తం పార్టీ ఎంపీ సీటు కోసం హేమాహేమీలంతా క్యూ కట్టారు. ఖమ్మం నుండి పోటీ చేసేందుకు సోనియాగాంధీ రావడం లేదు ? సోనియాగాంధీని ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఇది వరకు ప్రకటించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని తరుపున జిల్లా కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేశారు. మరో మంత్రి పొంగులేటి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఇక మరో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు కూడా ఖమ్మం సీటు కోసం పోరాడుతున్నారు. ఇదిలా ఉండగా సోనియాగాంధీ రాకుంటే సీటు తనదేనని ఇప్పటికే రేణుకా చౌదరి స్వయంగా ప్రకటించుకున్నారు. బీఆర్ఎస్ పక్షాన నామ నాగేశ్వరరావుకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ఖమ్మం జిల్లా పార్టీ తీర్మానం చేసి అదిష్టానానికి పంపింది. అంటే దాదాపు ఎంపీ సీటు విషయంలో బీఆర్ఎస్‌లో పెద్దగా గందరగోళం లేనట్లే కనిపిస్తుంది. బీజేపీ ఎంపీ సీటు కోసం సంఖ్యలోనే పోటీ పడుతున్నారు. గరికపాటి మోహన్‌రావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకా పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఉప్పల శారద, గల్లా సత్యనారాయణతో పాటు మరికొందరు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

- సీటు కోసం ఇద్దరు మంత్రుల బంధువులు దరఖాస్తు
- సీటు నాదేనంటున్న రేణుకాచౌదరి
- సోనియా పోటీ చేస్తారనే ప్రచారం పక్కకు పోయినట్లేనా ?




2 లో..

## మరో కాళేశ్వరం

**అశ్వారావుపేట/సత్తుపల్లి ప్రభాతవార్త :** రాష్ట్ర నీరుపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ మధ్యన ఓ మాటన్నారు. సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ సర్వం అవినీతిమయమని. రూ.7500కోట్లు నిలువునా మింగేశారని కూడా. తనతోపాటు మరో కీలకశాఖల క్యాబినేట్ మంత్రుల సమక్షంలో జరిగిన అత్యున్నత స్థాయి సమీక్షలోనే అమాత్యులు నిర్మొహమాటంగా ఈ ఆరోపణ చేశారు. అసలిదేమిటో కళ్ళతో చూద్దామని ప్రభాతవార్త ప్రతినిధుల బృందం(కొన్ని ఇతర పత్రికలతో కలిసి) క్షేత్ర స్థాయిలోని వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేసింది. కాలువల నిర్మాణంలో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి.



వాటర్ క్యూరింగ్ లేని సివిల్ పనులు

### సీతారామాలిఫ్ట్‌లో బయటపడుతున్న లొసుగులు

- లోకల్ శ్యాండ్‌తో పనికానిచ్చేస్తున్న కాంట్రాక్టర్లు
- ఇసుకపై అవగాహన లేదన్న ఓ ఉన్నతాధికారి
- గోదావరి నుంచి లీడ్ ఉండగా బరితెగింపు
- సివిల్ పనులకు కనీస వాటర్ క్యూరింగ్ లేదు
- నీటిపారుదల మంత్రి అన్నట్లే రూ.కోట్ల అవినీతి



నాసి రకం ఇసుక



2 లో..

## కమాన్.. గుస గుస!

### కౌన్సిలర్‌లంతా ఏకతాటిపైనే

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందులో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కొందరు కాంగ్రెస్ పెద్దలు అవిశ్వాసాన్ని ఆపాలని విశ్వప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోపక్క కాంగ్రెస్ పెద్దల అండతోనే అవిశ్వాస భరిలో దిగుతున్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ విషయంపై కౌన్సిలర్లంతా ఏకతాటిపై ఉన్నట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ చైర్మెన్ డీవిని గద్దెదించడమే లక్ష్యంగా అవిశ్వాసం జరుగుతుందని స్పష్టమవుతుంది. విశేషమేమిటంటే అవిశ్వాసం నెగ్గాక అందరూ కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని తెలుస్తున్న నేపథ్యంలో ప్రభాతవార్త ప్రత్యేక కథనం..



2 లో..

- డీవిని గద్దె దింపడమే వారందరి లక్ష్యం
- అవిశ్వాసం నెగ్గాక అందరూ కాంగ్రెస్ వైపే
- ఈ మేరకు కాంగ్రెస్ పెద్దలతో ఒప్పందం
- ఇల్లెందులో పుకార్లు షికార్లు చేస్తున్న వైనం

# ఖమ్మం సీటు యమ హాట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం కాంగ్రెస్ గుమ్మం అన్నట్లుగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలలో 9 స్థానాల్లో మిత్రపక్షంతో కలిపి కాంగ్రెస్ గెలుచుకుంది. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుండి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్, సీపీయం మద్దతుతో ఘన విజయం సాధించారు. త్వరలో పార్లమెంట్‌కు ఎన్నికలు జరగుతున్న నేపథ్యంలో దాదాపు ప్రధాన రాజకీయ పార్టీలన్ని పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించారు. ఇందుకు సంబంధించిన సన్నాహక కార్యక్రమాలు ఇప్పటికే అన్ని పార్టీలు మొదలుపెట్టాయి. బీజేపీ లాంటి కొన్ని పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి గెలవగలిగిన గెలుపు గుర్రాల కోసం అన్వేషణ చేస్తున్నాయి. కాగా బీఆర్ఎస్ కూడా ఉమ్మడి కమ్మం జిల్లాలో పార్టీ శ్రేణుల్లో క్షేత్రస్థాయిలో ఉత్సాహం నిపేందుకు సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించింది. అందులో భాగంగానే ఈ నెల 10వ తేదీన మాజీ మంత్రి కేటీఆర్ ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఖమ్మం జిల్లా విషయానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఖమ్మంలో తిరుగులేని మెజార్టీ వస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. గతంలో కూడా ఈ జిల్లాలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రేణుకా చౌదరి సరిగ్గా ఎన్నికల్లో పోరాడలేదని అభిప్రాయాలు ఉన్నాయి. ఎంత మాత్రం ఓట్ల కోసం డబ్బు ఖర్చు చేయకుండా అధికార పార్టీ ఒత్తిడిలకు లొంగారు అనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. అయినప్పటికి ఆమెకు ఖమ్మం పార్లమెంట్ పరిధిలో నాలుగు లక్షల పై చిలుకు ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో భారీ మెజార్టీతో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయం సాధిచారు. అయితే మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో ఘోర పరాజయం పాలైంది. కాంగ్రెస్ దాని మిత్రపక్షంగా ఉన్న సీపీఐ, 10 స్థానాల్లో 9 ఇంటిలో ఘనంగా విజయం సాధించి ఖమ్మం కాంగ్రెస్ గుమ్మం అంటూ మరొకసారి వెలుగెత్తి చాటినట్లు అయిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి తరుణంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి సునాయసంగా విజయం సాధిస్తారని అభిప్రాయాలు పరిశీలకులోల వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హస్తం పార్టీ ఖమ్మం పార్లమెంట్ సీటుకు ఎక్కడ లేని క్రేజ్ పెరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఆమె పోటీ చేస్తారనే ప్రచారం జరిగినప్పటికి, అప్పట్లో భట్టి విక్రమార్క తమ కుటుంబం నుండి మరొకరు పోటీ చేయరని ప్రకటించారు. అయితే ఈ సారి ఎన్నికల్లో ఖమ్మం ఎంపీగా పోటీ చేయాలని, తనకు సీటు ఇవ్వాలని మల్లు నందిని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలుస్తుంది. అందుకనుగుణంగానే జిల్లా కాంగ్రెస్ నాయకులు కొందరు మల్లు నందిని ఖమ్మం నుండి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలంటూ టీపీసీసీ కార్యాల యంలో ధరఖాస్తు అందజేసినట్లు సమాచారం.

ఇదిలా ఉంటే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కూడా ఖమ్మం సీటు కోసం అధిష్టానానికి ధరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా వీ.హనుమంతరావు, మాజీ రాజ్యసభ సభ్యుడు, ఆయన కూడా ఖమ్మం సీటు బీసీలకు కేటాయించాలని కోరుతూ తనకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా మాజీ కేంద్రమంత్రి ఇది వరకు ఖమ్మం పార్లమెంట్ నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రేణుకా చౌదరి తిరిగి తనకు ఈ సారి కూడా ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. అంతటితో ఆగకుండా ఖమ్మం సీటు తనకు రాకుండా ఎవరు అడ్డుకోలేరని కూడా ఆమె ఇప్పటికే ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. కాంగ్రెస్ సీటు కోసం ఇద్దరు మంత్రులకు సంబంధించిన బంధువులు, ఒక కేంద్ర మాజీ మంత్రి, ఒక మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత పోటీ పడుతుండడంతో ఇక్కడ సీటు కేటాయింపు అంశం కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.

**-సోనియాగాంధీ పోటీ చేస్తారని ప్రచారం ఆగినట్లేనా ?**

ఖమ్మం ఎంపీగా ఈ సారి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పోటీ చేస్తారని భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకు ప్రకటించారు.

ఆమె తెలంగాణ నుండి పోటీ చేయడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో ఆమె ప్రభావం కాంగ్రెస్‌కు లబ్ధి చేకూరుతుందని కూడా కొంతమంది నాయకులు వ్యాఖ్యానించారు. రేణుకా చౌదరి తనకు సీటు కేటాయిస్తారని ప్రకటించుకునే సందర్భంలో కూడా సోనియాగాంధీ వస్తే స్వాగతిస్తాం, ఆమెకు గెలిపించుకుంటామని చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఇటీవల ఎందుకో సోనియా గాంధీ పోటీ చేస్తారని ప్రచారం కాస్తా ఆగిపోయినట్లు కనిపిస్తోంది. ఇటు మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అటు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ఇద్దరు కూడా ఖమ్మం సీటు కోసం ధరఖాస్తు చేసుకోవడం, ఇతర అభ్యర్థులు ఖమ్మం ఎంపీ సీటు కోసం క్యూ కట్టడంతో ఇక సోనియాగాంధీ ఇక్కడ పోటీ చేస్తారనే అంశం పక్కకు పోయినట్లేనని కొందరు పేర్కొంటున్నారు. మొత్తం మీద ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సందడి దాదాపు ప్రారంభమైనట్లు కనిపిస్తోంది.

# మరో కాళేశ్వరం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆర్లపెంట-బోగందానిగండి మధ్య అడవిలో నడుస్తున్న మొక్కుబడి పనుల్లో నీటిపారుదల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడింది. "అడవి" అనే పదాన్ని ఇక్కడ ఎందుకు వాడాల్సి వచ్చిందంటే.,ఈ కారడవిలోకి ఎవరొచ్చి చూస్తారులే అనే ధీమాతోనే సివిల్ పనులు గతి తప్పినట్లు ప్రాథమికంగా కనిపిస్తున్నది. పలు ప్రదేశాల్లో కాలువలమీద నిర్మించిన సింగిల్‌లైన్‌రోడ్‌బ్రిడ్జిలు(ఎస్ఎల్ఆర్‌బి) లకు కనీస వాటర్ క్యూరింగ్‌లేదు. పక్కగోడలకు అక్కడక్కడా పగుళ్ళు కనిపిస్తున్నాయి. ఇక్కడ వినియోగించే "ఇసుకనాణ్యత" ఆందోళన కలిగిస్తున్నది. లీడ్ ఎక్కడిచ్చారని అశ్వారావుపేట డిఈఈ కృష్ణని ఆరాతీయగా "గోదావరి ఇసుక" అని స్పష్టంచేశారు. కానీ అది అలా లేదు. స్థానిక వాగులనుంచి సేకరించినదిగానే కనిపిస్తున్నది. ఇసుక ప్రస్తావన వచ్చింది కాబట్టి అసలు నదుల్లోని దాన్నే వినియోగించమని ఇంజనీర్లు ఎందుకు చెబుతారో ఒక్కసారి చూద్దాం. నీటి ఒరవడికి వత్తిడికి పూర్తిస్థాయిలో గ్రేడ్‌అయి ఇసుక రేణువులన్నీ ఒకే సైజులో (పార్టికల్స్ ఆర్‌మోర్‌యూనిఫాం) ఉంటాయి కాబట్టి. దీంతో దుమ్ముశాతం ఏమాత్రం లేకుండా, పటిష్ఠంగా ఉన్నప్పుడు దీన్ని సిమెంట్‌తో కలిపితే ఆ కాంక్రీట్ పోర్షన్‌కి తిరుగులేని బలమొస్తుందనేది సాంకేతికంగా ఆమోదంపొందిన అంశం. అందుకనే ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో ఖచ్చితంగా నదుల్లోని ఇసుకనే వినియోగిస్తారు. అందుకోసం ఎస్టిమేషన్లలోనూ నిధులను జాస్తిగా కేటాయిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే అసలు ఇసకే ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. మరి అలాంటి ప్రాముఖ్యత గల ఈ విషయంలో ఇంజనీర్లు గాలికొదిలేశారు. సైట్‌లో పనులు జరుగుతున్నప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు అసలు జాడ ఉండటంలేదనేది సుస్పష్టం. ఈచెత్త ఇసుకలోనే కోటానుకోట్లు మిగులుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఏ ఇసుక వాడుతున్నారో నాకు తెలియదు : ఓ కీలక ఇంజనీర్**

అత్యంత ప్రధానమైన ఈ ఇసుక వినియోగంపై ప్రభాతవార్త ప్రతినిధి ఓ కీలక ఇంజనీర్‌ని ఫోన్‌లో వివరణ కోరారు. ఆయన ఖమ్మం-భద్రాద్రి రెండు జిల్లాలకూ కలిపి సీతారామాలిఫ్ట్ మీద ఉన్నతాధికారి. ఆ మాటలు వింటే పిచ్చెక్కుతుంది. సార్ చిలకపలుకులిలా ఉన్నాయి. "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ఏరకమైన ఇసుకను వాడాలో నాకు తెలియదు. దాన్ని కిందిస్థాయి సిబ్బంది చూసుకుంటారు. అయినా కాంట్రాక్టర్లు వారి ఇష్టంవచ్చిన సరుకుని తెచ్చుకోవచ్చు. భద్రాచలం చుట్టుపక్కల ఎక్కడో సేకరిస్తారనుకుంటా". ఇది ఆయనగారి తెలివితేటలు. ముందేమో అసలు అవగాహన లేదన్నారు. వెంటనే ఏమంటున్నారూ.,.గుత్తేదారుదే గుత్తాధి పత్యమట. అంటే ఈయనకి కనీస అవగాహన లేదనుకోవాలా ? గాడితప్పిన వ్యవస్థలో ఈయనా ఒక కీలుబొమ్మలా మారారనుకోవాలా ? తెలిసీ తెలియనట్లు నటిస్తున్నారనుకోవాలా ? వాటాల్లో భాగస్వాములనుకోవాలా ? గుత్తేదారు ఇష్టమైతే ఇక ఎస్టిమేషన్లెందుకు టెండర్లెందుకు లీడ్ ఇవ్వడమెందుకు. ఇలా ఉన్నదీ ఇరిగేషన్ విభాగపు అనాగరికపోకడలు. పైగా ఆయనకు ఫొటోలు పెట్టి "ఇది నిజంగా గోదావరి ఇసుకేనా" అని అడిగితే నీళ్ళు నమిలారు. కాదని ఆయనే పరోక్షంగా అంగీకరించినట్లేఇది. కాబట్టి పనికిమాలిన ఇసుకతో లిఫ్ట్‌అంతా గల్లంతే అనే ఆరోపణ చేస్తే తప్పేంటి ? దీన్ని కాళేశ్వరంతో పోలిస్తే అతిశయోక్తి ఎందుకవుతుంది. ఇలా ప్రతీ అంశంలోనూ అక్రమాలే. పూర్వపు ఇందిరాసాగర్ పైపులు తవ్విపట్టుకుపోతున్నారు. దీనిపైన కూడా వరుస కథనాలు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా దుమ్ముగూడెం నుంచి పాలేరుదాకా మధ్యలో ఎక్కడెక్కడ వ్యవస్థ లోపభూయిష్టంగా మారిందో సమస్త ఆధారాలతో ప్రజలముందుంచడం జరుగుతుంది. అంతం కాదిది ఆరంభం. రూ.7500 కోట్ల జమాఖర్చుల వివరాలను అందులోని డొల్లతనాన్ని రేపటినుంచి బహిర్గతం చేస్తాం.

**నాణ్యతాలోపాలు లేవు: డిఇఇ కృష్ణ**

దీనిపై అశ్వారావుపేట డిఈఈ కృష్ణని ప్రభాతవార్త వివరణ అడుగగా, నాణ్యతలోపాలు లేవన్నారు. క్వాలిటీ సూపర్ అని చెప్పుకున్నారు. ఇదంతా గోదావరి ఇసుకేనన్నారు. సీజన్‌లు మారుతున్నప్పుడు టెంపరేచర్‌లో ఎర్పడే మార్పులకనుగుణంగా ఈ బ్రేక్స్ సహజమన్నారు.

# కమాన్ గుస గుస!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇల్లెందు మారుమూల ఏజెన్సీ ప్రాంతం. సింగనేణికి పుట్టినిల్లు. దశాబ్దాల చరిత్ర. ఒక్కప్పుడు కార్మికులతో కలకలలాడింది. ఇప్పుడు వెలవెలబోతుంది. ఐనప్పటికీ ఇల్లెందు మున్సిపాలిటీగా అవతరించింది.

24 వార్డులు, 8వేల గృహాలు మాత్రమే ఉన్నాయి. ఎటుచూసినా ఎటుచూసినా రెండు చదరపు కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఐనప్పటికీ ఇక్కడ రాజకీయాలు ప్రత్యేకం. చరిత్రను పరిశీలిస్తే. నియోజకవర్గం ఒకప్పుడు ఎన్డీకి కంచుకోట. మున్సిపాలిటీలో మాత్రం. పరిస్థితులు భిన్నంగా ఉండేవి. ఏది ఏమైనప్పటికీ పులు పార్టీలు ఛైర్మెన్ పదవిని అలంకరించారు. ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు అసలు రాజకీయ రగడ ప్రారంభమైంది అదేందో చూద్దాం.

**-ఎందుకు ఈ రగడ**

నిజానికి భీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన నాలుగేండ్లలో ఇల్లెందు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నప్పటికీ ఆదినుంచీ మున్సిపల్ ఛైర్మన్ డీవిపై తీవ్ర వ్యతిరేకత ఉంది. నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్సీ తాత మధుల అండదండలతో ఛైర్మెన్ గిరికి ఎక్కాడు. అప్పటి నుంచి కౌన్సిలర్‌లతో సన్నిహితం లేకపోవడం, వల్గర్‌గా మాట్లాడం కౌన్సిలర్‌లు తీవ్రంగా వ్యతిరేకత మొదలైంది. ప్రధానంగా మున్సిపాల్టీలో శంకుస్థాపనలు చేయాలంటే ప్రోటాకాల్ పాటించాల్సి ఉంది. ఆ సందర్భం గతనాలుగేళ్లలో కనిపించలేదు. ఏ వార్డుకెల్లినా కేవలం అధికారులతో పాలు మన్సిపల్ ఛైర్మెన్ మాత్రమే శంకుస్థాపనలు చేసేవారు. చేసేవరకు కౌన్సిలర్‌లకే తెలియక విస్తుపోయేవారు. అప్పటి నుంచి ప్రతిఒక్కరిలో డీవిని దించాలని అప్పటి ఎమ్మెల్యే హరిప్రియనాయక్ వద్ద కౌన్సిలర్‌లంతా మొండిపట్లు పట్టారు. జీవో అడ్డుకావడంతో నాలుగేళ్ల ఒపిక పట్టాల్సి వచ్చింది. ఇప్పుడు సమయం అనుకూలించడంతో రంగంలోకి దిగారు. ఏకంగా డీవిని గద్దెదించడమే లక్ష్యంగా క్యాంపుకు తరలివెళ్లారు.

**-ప్రస్తుత భీఆర్ఎస్ అంతా కాంగ్రెస్సే!**

ప్రస్తుత భీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెడుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 5న ఏంజరుగుతుందనే ఉత్కంఠ అందిరికీ తెలిసిందే. ఇక్కడ రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. భీఆర్ఎస్‌లో ఉన్న కౌన్సిలర్లంతా అవిశ్వాసం నెగ్గాక కాంగ్రెస్‌లోకే నంటు ప్రచారం జరుగుతుంది. ఈమేరకు కాంగ్రెస్ పెద్దలతో ఒప్పందం జరిగినట్లు పుకార్లు శికార్లు చేస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే కాబోయే ఛైర్మెన్ అవిశ్వాసం నెగ్గిన వెంటనే తన కౌన్సిలర్లుతో కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు ప్రచారం పెద్దఎత్తున జరుగుతుంది.

**-ఇంతకీ ఛైర్మెన్ ఎవరు?**

ఒకవేల భీఆర్ఎస్ కౌన్సిలర్లుందు పంతం నెగ్గితే ఛైర్మెన్ ఎవరనే చర్చ జరుగుతుంది. అవిశ్వాసం తెరపైకీ వచ్చినప్పటి నుంచి కాబోయే ఛైర్మెన్ ఎవరంటూ చర్చజరుగుతుంది. నిజానికి చెప్పాలంటే గత కొన్ని సంవత్సరాలుగా ఛైర్మెన్‌గా ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి కొండపల్లి గణేశ్ సతీమణి సరితపేరు ప్రచారం జరుగుతుంది. అంతే కాకుండా ఇటీవల మడత వెంకట్ గౌడ్ సతీమణి మడత రమావెంకట్‌గౌడ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. వీరితోపాటు కడకంచి పద్మ పేరుకూడా అక్కడక్కడ ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. మేజారిటీగా కొండపల్లి సరితకే మొగ్గుచూపుతు న్నట్లు తెలు స్తుంది. వీరంతా అవిశ్వాసం నెగ్గాక కాంగ్రెస్ కండువా కప్పుకు నేందుకు సిద్ధమైనట్లు దాదాపుగా ఖరారైంది. ఐనప్పటికీ ఛైర్మెన్ తనవంతు పాత్రను పోషిస్తున్నారు. అవిశ్వాసం జరగకుండా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వేచి చూద్దాం 5వ తారఖువరకు.

# పర్ణశాలలో పంచవటి కుటీరం తొలగింపు

**-కుటీరాన్ని పున:నిర్మిస్తున్న ఆలయ అధికారులు**

**-కుటీరంతో పాటు సీతారామలక్ష్మణుల విగ్రహాలకు మరమ్మతులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతారాముల పంచవటి కుటీరాన్ని దేవాలయ అధికారులు తొలగించి నూతన కుటీరాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న సీతమ్మవారి పంచవటి కుటీరాన్ని నిర్మించారు. అట్టి కుటీరం తరుచూ మరమ్మత్తులకు గురవుతుంది. ఆనాడు సీతారామలక్ష్మణులు వనవాసం చేసిన సమయంలో దట్టమైన అడవి ఉండేది. ఆనాడు శ్రీరామచంద్రుడు నివాసం ఏర్పరుచుకొనుటకు ఒక కుటీరాన్ని నిర్మించాల్సిందిగా లక్ష్మణుడిని ఆదేశిస్తాడు. పర్ణశాల సమీపంలో దట్టమైన అటవీ



ప్రాంతంలోని వెదురుబొంగులను తీసుకుని వచ్చి లక్ష్మణుడు కుటీరాన్ని నిర్మిస్తాడు. ఆనాడు పురాణ గాథలో ఉన్న దృశ్యాలు భక్తులకు కంటికి ఉట్టి పడేలా పర్ణశాల దేవాలయం పక్కనే వెదురుబొంగులతో కుటీరం ఉంది. కుటీరం చుట్టూ సీతారామలక్ష్మణుల విగ్రహాలు, బంగారు లేడీ, సీతమ్మవారి పాదాలు, రాములవారి పాదాలు, రావణాసురుడు సీతమ్మవారి అపహరణ దృశ్యాలు తదితర విగ్రహాలు పంచవటి కుటీరం చుట్టూ ఉన్నాయి. గత కొంతకాలంగా విగ్రహాలు మరమ్మత్తులకు గురవ్వడంతో పలు వార్త పత్రికల్లో దేవాలయ అదికారుల తీరు విమర్శలు వెల్లువెత్తాయి. మరమ్మత్తులకు కూడా నోచుకోని విగ్రహాలు.. పట్టించుకోని అధికారులు అనే శీర్షికన అనేక కథనాలు వచ్చాయి. అలాగే గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదలు కుటీరం వద్దకు వరద నీరు చేరడంతో వెదురుతో నిర్మించిన కుటీరం కృంగంది. దీంతో దేవాలయ అధికారులు స్పందించి పంచవటి కుటీరం పునఃనిర్మించాలని, విగ్రహాలకు మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. దీంతో పంచవటి కుటీర పునఃనిర్మాణ పనులు మొదలు పెట్టారు. పాత కుటీరాన్ని తొలగించి ఆ ప్రదేశంలో కొత్తగా కుటీర నిర్మాణం ప్రారంభించారు. అలాగే మరమ్మత్తులకు గురైన సీతారామలక్ష్మణ విగ్రహాలకు కూడా మరమ్మత్తులను చేపట్టారు.

**-ఆకట్టుకోని బాపూ నిర్మించిన కుటీరం,విగ్రహాలు**

పర్ణశాలలోని 2003 పుష్కరాల సమయంలో పర్ణశాల సుందరీకరణ అనే పేరుతో సినీ దర్శకుడు బాపూ ఆధ్వర్యంలో పాత కుటీరం పక్కనే కొత్త కుటీర నిర్మాణం, సీతరామలక్ష్మణుల విగ్రహాల నిర్మాణం జరిగింది. అట్టి కుటీరం, విగ్రహాలు భక్తులను ఆకర్షించలేకపోయాయి. పాత కుటీరం వద్దనే సీతారామలక్ష్మణుల విగ్రహాలకు భక్తులు పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. బాపూ డిజైన్ చేసి నిర్మించిన విగ్రహాలు శిధిలావస్థలో చేరాయి. కుటీరం కూడా భక్తులను ఆకర్షించలేకపోయింది. ఆనాడు పురాణగాథల్లో చెప్పినట్లుగా, కళ్ళకు అదినట్లుగా పాత కుటీరం భక్తులను ఎంతో ఆకర్షించింది. అట్టి కుటీరాన్నే మరలా దేవాలయ అధికారులు పునఃనిర్మిస్తున్నారు. ఏది ఏమైనా నిత్యం అనేకమంది భక్తులు సందర్శించే పంటవటి కుటీరాన్ని భక్తులను ఆకర్షించేలా 10 కాలాల పాటు ఉండేలా పంచవటి కుటీర నిర్మాణాన్ని చేపట్టాలని అనేకమంది భక్తులు కోరుకుంటున్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్‌లు పట్టివేత

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*
ముదిగొండ మండలం లోని గంధసిరి గ్రామం నుంచి నేలకొండపల్లి గ్రామంకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను నేలకొండపల్లి పోలీసులు పట్టుకున్నారు. నాచేపల్లి గ్రామంకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దొండ సాయికృష్ణ ఇసుక లోడు ట్రాక్టర్‌తో వస్తుండగా నాచేపల్లి క్రాస్‌రోడ్ వద్ద పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నారు. కాగా, అదే గ్రామంకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్



పాలుగోతు పవన్ ఇసుక లోడు ట్రాక్టర్‌తో వస్తూ నేలకొండపల్లి లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ వద్ద పెట్రోలింగ్ పోలీసులకు దొరిక పోయాడు. రెండు ఇసుక లోడు ట్రాక్టర్‌లను పెట్రోలింగ్ పోలీసులు స్వాధీనం చేసుకుని నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్‌లు, సదరు ట్రాక్టర్‌ల యజమానుల పైన కేసులు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా, దొంగతనంగా ఎవ్వరైనా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఆత్మీయ వీడ్కోలు సభకు బిక్కముఖంతో హాజరైన సర్పంచ్‌లు

**- గ్రామాల్లో సమస్యలు జఠిలం కాకుండా చూడండి**

**- ఎస్సై కొండల్‌రావు విజ్ఞప్తి**





*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*
ఐదేళ్ళపాటు సర్పంచ్‌లుగా పనిచేసిన వారిని మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా శుక్రవారం బిక్కమొహంతో హాజరయ్యారు. దాదాపు 27 మంది సర్పంచ్‌లు ఉండగా 20 మంది హాజరయ్యారు. ఈ ఐదేళ్ళలో కొందరు సర్పంచ్‌లు ఆర్ధికంగా బలపడగా మరి కొందరు అప్పుల పాలయ్యారు. దాదాపు నలుగురు, ఐదుగురు సర్పంచ్‌లు పంట పొలాలను అప్పుల కోసం అమ్ముకోగా, మరి కొందరు సర్పంచ్‌లు ఈ పదవీ ఎప్పుడై పోతుందా అని ఎదురుచూడగా ఇద్దరు, ముగ్గురు సర్పంచ్‌లు మాత్రం నాలుగు రాళ్ళు వెనకేసుకున్నారు. ఎలాగూ ఐదు సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో ఎంపిపి, ఎంపిడిఓలు వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా కొందరు సర్పంచ్‌లు అప్పుడే ఐదేళ్ళు పూర్తయ్యా అంటూ పెదవి విరుస్తుండగా అప్పుల పాలైన సర్పంచ్‌లు కూడా పదవి లేని లోటు కనబడుతుందనేది సర్పంచ్‌ల ముఖాల్లో స్పష్టంగా కొట్టిచ్చినట్లు కనిపించింది. రక్త కన్నీరు సినిమాలో నటుడు నాగభూషణం పరువు పోయినా ఫర్వాలేదు గాని, కుర్చీ కావాలని చెప్పిన డైలాగ్ ఈ సమావేశంలో గుర్తు చేసిందనడంలో సందేహం లేదు. ఏది ఏమైనా రాజకీయ నాయకులకు కుర్చీపై ఎంత మమకారం ఉంటుందో సమావేశంలో హాజరైన కొందరు సర్పంచ్‌లను చూస్తే అర్ధమవుతోంది.

**సమస్యలు జఠిలం కాకుండా చూడండి... ఎస్సై బి. కొండల్‌రావు...**

ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరగగా, ఎస్సై బి. కొండల్‌రావు మాట్లాడుతూ ఐదేళ్లపాటు సర్పంచ్‌గా ప్రజల ఆశీస్సుల మేరకు అభివృద్ధి చేసి ఉంటారని, పదవులకే వీడ్కోలు తప్పా రాజకీయాలకు కాదని, గ్రామాల్లో సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను జఠిలం చేయవద్దని నాయకులకు గుర్తు చేశారు. సమస్య ప్రాథమిక దశలో ఉన్నప్పుడే పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, డిఎల్‌పిఓ వాసిరెడ్డి ప్రభాకర్‌రావు, ఎంపిడిఓ చిట్యాల సుభాషిణి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ప్రజాప్రతినిధులుగా రాణించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఈ ఎం. అశోక్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఈ నెల 6తో ముగియనున్న ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ

**పాత ఓటర్లు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలి...**

**2021లో మొత్తం ఓటర్లు 87,172**

**ప్రస్తుతం 53,463మంది ఓటర్లు ధరఖాస్తు**

**పిబ్రవరి 21న ప్రింటింగ్ డ్రాఫ్ట్**

**ఏప్రిల్ 4న పైనల్ పబ్లికేషన్స్**

**విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్**



*ఖమ్మం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*
త్వరలో జరగబోయే ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తమ ఓటును ఈ నెల 6వ తేదీలోపు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఓటు హక్కు కలిగిన వారు, కొత్త ఓటర్లు అందరూ కూడా తిరిగి ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫారం 18 ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని, ఆన్‌లైన్ ద్వారా లేదా ధరఖాస్తు ఫారం ద్వారా ఓటర్ నమోదు కోసం ధరఖాస్తులు ఈ నెల 6వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు డిగ్రీ ప్రొవిజినల్, సర్టిఫికెట్ పత్రులు, పాస్ ఫోటో జత చేయాల్సి ఉంటుందని, అధికారులు విచారణ కోసం వచ్చినప్పుడు ఆయా పత్రులపై గెజిటెడ్ ఆఫీసర్ చేత సంతకం చేయించి విచారణకు వచ్చే సంబందిత అధికారులకు చూఇపంచాల్సి ఉంటుందని తెలిపారు. 2021లో మొత్తం 87,172ఓటర్లు ఉన్నారని, ప్రస్తుతం 53వేల 463మంది తమ దరఖాస్తులు సమర్పించారని, 3సంవిత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసుకోవచ్చని వివరించారు. పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు కలిగి ఉండేందుకు సాదారణ ఓటర్లు ఎవరైనా మిగిలిపోయి ఉంటే 18సంవత్సరాల పైబడిన వారు వెంటనే తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈవీఎం గోడౌన్ నూతన కలెక్టరేట్‌లోకి మార్చడం జరిగిందని, 10రోజుల పాటు ఈవీఎంల పనితీరును వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించటం జరుగుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, డీపీఆర్‌వో గౌస్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటి- వివిసి గ్రూప్ సంస్థల సిఎండి

**- గాంధీ భవన్‌లో వంకాయలపాటి దరఖాస్తు**

*ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 02:*
ఖమ్మం పార్లమెంట్ స్థానానికి తాను పోటీ చేస్తానని వివిసి గ్రూపు సంస్థల ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాదు తెలిపారు. శుక్రవారం హైదారాబాదులోని గాంధీ భవన్‌లో ధరఖాస్తు చేశారు. క్షేత్రస్థాయి నుండి ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో వివిసి ట్రస్టు అందిస్తు న్నసేవలను ధరఖాస్తులో పొందు పరి చారు. కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి సు ము ఖత వ్యక్తం చేస్తూ ధరఖాస్తు అందచేశారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాను మున్షీ ద్వారా అందచేసిన తన ధరఖాస్తును



పరిశీలించి అధిష్టానాన్ని ఒప్పించాలని రాజేంద్ర ప్రసాదు కోరారు.

## నేరాలు-దారుణాలు

### పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోగలరు: తహశీల్దార్ హుస్సేన్

*కొణిజర్ల, ఫిబ్రవరి02,ప్రభాతవార్త:*



పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ తఫసీల్ హుస్సేన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఈ నెల6తో ముగుస్తుందని, అట్టి ఎమ్మెల్సీ ఓటుకు అర్హత ఏదైనా డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయి ఉండాలని, మండల పరిదిలో ఇప్పటివరకు 1628 దరఖాస్తులు వచ్చాయని, గతంలో 2500 మంది దరఖాస్తు చేసుకున్నారని, నేటితో కేవలం మూడు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, డిగ్రీ పూర్తి చేసి అర్హులైన ప్రతిఒక్కరూ త్వరపడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని, భారత పౌరులైన మనందరం రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.


### యువకుడు ఆత్మహత్యాయత్నం

*కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



యువకుడు పురుగుమందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శుక్రవారం చో టు చేసు కుంది. అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి...బత్తుల రామారావు కుటుంబ కలహాలతో మనస్దాపం చెంది పురుగుమందు సేవించి ఆత్మహాత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో స్దానికులు 108కి సమాచారం అందించడంతో కామేపల్లి 108 ఈఎంటీ బి.లింగమూర్తి, పైలట్ కోయల రవీందర్ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా యువకుడి ఆరోగ్య పరిస్దితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల ద్వారా తెలిసింది.

### వైభవోపేతంగా సమ్మక్క -సారలమ్మ ప్రతిష్టాపన మహోత్సవం



*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*
ఖమ్మం పట్టణంలో శ్రీసమ్మక్క - సారలమ్మ ప్రతిష్టాపన మహోత్సవాల సంబురాలు అంబున్నాంటాయి. 24వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్డు నందు డౌలె కిరణ్‌కుమార్, రితిష (శివశక్తి)ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 12.45 నిమిషాలకు అమ్మవార్లను గద్దెలపై ఆవాహనం చేశారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి కౌడెగాయి ధర్మాభాయి (లేటు) బానసోడె పున్నబాయి కుమారులు, కుటుంబసభ్యులు దాతలుగా నిలిచారు. అనేక మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గద్దెలపై కొలువుదీరిన అమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించి తరించారు. ప్రతిష్టాపన సమయంలో శివభక్తి మంత్రోచ్చరణాలకు భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిధులుగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, 1టౌన్ సీఐ ఉదయ్, షీ టీం సీఐ అంజలిలు హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.




## ఈ నెల 5న గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐరన్ స్క్రాప్ వేలం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 5వ తేదీన భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఐరన్ స్క్రాప్ వేలం పాట నిర్వహించబడునని పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో డిపాజిట్ కట్టి పాటలో పాల్గొనాల్సిందిగా కోరారు. వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయం పనిదినాల్లో సంప్రదించ వచ్చునని పేర్కొన్నారు.

## ముస్లీం సంక్షేమ సంఘం ఏర్పాటు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణం లోని ముస్లీంల సంక్షేమం కొరకు అహ్లె సున్నత్ వల్ జమాత్ వెల్ఫేర్ సొసైటీని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా షేక్ రబ్బాని, ఉపాధ్యక్షుడిగా ఎం.డీ.ఖాజామస్తాన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డీ.సర్వర్‌మియా, ఉప కార్యదర్శిగా షేక్ జాకీర్ హుస్సేన్, కోశాధికారిగా ఎం.డి.ఇలియాస్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.డీ.ఇబ్రహీం, సభ్యులుగా ఎండీ రహీం, అహమద్ హుస్సేన్, సరాధిన్‌ఖాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్థానిక ముస్లీం నాయకుల సూచనలు, సలహాల మేరకు పట్టణంలో గల ముస్లీం సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా చేపట్టడమే లక్ష్యంగా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లీంలు పాల్గొన్నారు.

## శోభన్‌నాయక్‌కు ఘనసన్మానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, డీఎఫ్‌వో కృష్ణగౌడ్‌ల చేతులమీదుగా దుమ్ముగూడెం మండలం పారెస్టు అధికారి శోభన్‌నాయక్ జనవరి 26న ప్రశంసాపత్రం పొందినందుకు గాను భద్రాచలం సిటీ స్టైల్ జీమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డి సభ్యులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ .. అక్రమ కలప రవాణాను అరికట్టడంలో, విలువైన వృక్ష సంపదను అన్యాక్రాంతం కాకుండా, పోడు కొట్టకుండా నివారించడం, కలప తరలిస్తున్న విలువైన టేకు, తునికి అక్రమ లారీలను పట్టుకుని, అటవీ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం వలన ఈ ప్రశంసాపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంతి వెంకటకృష్ణ, పసగడ రాజేష్, బోగాల వీరారెడ్డి, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్వాలను మర్యాద పూర్వకంగా కలిసి మహేష్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావును ఆయన నివాసంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదివాసీలను లక్ష్యంగా చేసుకుని చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారులు -ఏఎస్పీ

భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో శుక్రవారం రాజుపేట కాలనీలో మానవ హక్కుల సంఘం జిల్లా అద్యక్షుడు మత్తవరపు జానకిరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతానికి గుండె కాయ వంటి భద్రాచలం నడిబొడ్డులో ఆదివాసీ చట్టాలు క్రమక్రమంగా నిర్వీరమైపోతున్నాయి తప్ప ఏ మాత్రం పటిష్ట చర్యలు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. తెలంగాణ, ఆంధ్ర బోర్డర్‌లో ప్రభుత్వ భూములను గత సంవత్సరం ఆదివాసీలు రెండు సెంట్ల కోసం గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండా పైగా హై కోర్టులో కేసు ఉన్నప్పటికి దౌర్జన్యంగా అర్ధరాత్రి పోలీసులతో వచ్చి కూల్చడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గతంలో భద్రాచలం పట్టణం మొత్తం అప్పటి పీవో ప్రభుత్వ భూములను సర్వే చేయించి బోర్డులు ఏర్పాటు చేశారని, వలస గిరిజనేతరులు ఆ బోర్డులను రాత్రికి రాత్రి ఎల్‌టీఆర్ 1/70 చట్ట ఉల్లంఘనటకు పాల్పడిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అధికారులు మీనమేశాలు లెక్కిస్తున్నారని, ఆదివాసీ సంఘాలు హక్కుల అమలు కోసం ఎన్ని ఉద్యమాలు చేసినా అదికార యంత్రాంగం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను గౌరవించే అధికారులు ఇక్కడ పనిచేయాలని డిమాండ్ చేశారు. గత ఎమ్మెల్యే హయాంలో భద్రాచలం పట్టణంలో విపరీతంగా బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయని, ప్రస్తుత ఎమ్మెల్యే కూడా ఆదివాసీ చట్టాలకు లోబడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు, వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారినా బెల్ట్‌షాపుల తీరుమారలే

### -కే.వీ.రమణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సందర్శించి పలువురి గ్రాడ్యుయేట్లను గ్రాడ్యుట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచిస్తూ, పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆన్‌లైన్‌లో అప్లై చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుడు కే.వీ.రమణ మాట్లాడుతూ .. ప్రభుత్వాలు మారినా బెల్ట్ షాపుల నివారణ మారలేదని విచారణ వ్యక్తం చేశారు. బెల్ట్‌షాపులు నివారిస్తామని గత ఎన్నికల్లో హామీలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తరువాత ఈ ఊసే మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల జీవితాలు ఆగమైనా కానీ అక్రమార్జనే ధ్యేయంగా వైన్‌షాపు యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నాయని, అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను అదుపు చేయాల్సిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. బెల్ట్‌షాపుల కారణంగా మద్యానికి బానిసై, అప్పుల పాలై కుటుంబాలకు కుటుంబాలే నాశనం అవుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి బెల్ట్‌షాపులను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గాడిద దామోదర్, సోడే వీరస్వామి, ఇల్లందుల శేషు, కనుక సాగర్, పాయం సింగవరం, కొప్పుల శేఖర్, గురుజాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలను పడగొట్టడం హేయమైన చర్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం సమీపంలోని రాజుపేట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో రెండు సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఆదివాసీల గుడిసెలను అర్ధరాత్రి సమయంలో అక్రమంగా కూల్చివేయడాన్ని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు ఖండించారు. అచ్యుతాపురం గ్రామంలో ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీల గుడిసెలు తొలగించడం, దొడ్డిదారిన దొంగతనంగా కూల్చివేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు. నిరుపేద ఆదివాసీలు గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వాలు పేద వారికి అండగా ఉండకుండా, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన వారికి అండగా ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మండల అధ్యక్షుడు కుర్సం రవి, కారం యేసుబాబు, మిచ్చా దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



## టీపీటీఎఫ్ ద్వితీయ మహాసభలు విజయంతం చేయండి

### -టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ.రాజు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




టీపీటీఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బీ.రాజు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలో కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల బ్యానర్‌లు, వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే టీపీటీఎఫ్ రాష్ట్ర స్థాయి ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సరిపడా నిధులు కేటాయింపులు చేయడం లేదని, ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో 26076 పాఠశాలలు ఉండగా, 6678 సింగిల్ టీచర్ బడులు, 7వేల బడులలో 5 తరగతులకు గాను ఒక్కటే గది ఉందని, ఉపాద్యాయులు సరిపడా లేక విద్యారంగం నష్టపోతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు సమానమైన, నాణ్యమైన విద్యను ప్రభుత్వాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సభ సభలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ప్రొఫెసర్లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బీ.రవి, కార్యదర్శులు ఎల్.భాస్కర్, బీ.భద్రు, కేజీబీవీ ఎస్‌వో, పీజీసీ ఆర్టీలు, సీఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రైకార్ లబ్ధిదారుల కొరకు ప్రత్యేక క్యాంపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ట్రైకార్ రుణాలు మంజూరైన లబ్ధిదారులు 2020 -21, 2021 -22 సంవత్సరంలో ట్రైకార్ రుణాలు మంజూరు అయ్యి లోన్ ఎకౌంట్ మరియు నాన్ ఆపరేటివ్ అకౌంట్స్ తీసుకుని లబ్ధిదారుల కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ఎకౌంట్స్ ఓపెనింగ్ కొరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని, కావున 2020 -2021, 2021 -2022లో ట్రైకార్ రుణాలు మంజూరు అయ్యి ఇంకా లోన్ ఎకౌంట్, నాన్ ఆపరేటివ్ అకౌంట్స్ తీసుకోని లబ్ధిదారులు సంబంధిత పత్రాలతో మండల పరిషత్ కార్యాలయం నందు హాజరు కావాలని లబ్ధిదారులకు ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## సర్పంచుల సేవలు అభినందనీయం

*బోనకల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*



మండలంలోని 21 గ్రామాల సర్పంచులు సేవలు అభినందనీయమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. సర్పంచుల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆనందరావు మాట్లాడుతూ ప్రతి సర్పంచ్ వారి గ్రామాన్ని వారి ఇంటిలా భావించి సేవలందించారని పదవి కాలం పూర్తి అయినప్పటికీ గ్రామాభివృద్ధిలో నిరంతరం వారి పాత్ర ఉంటుందన్నారు. కోవిడ్ కష్టకాలంలో సర్పంచ్ వారి ప్రాణాలకు సైతం తెగించి కష్ట పడ్డారన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఉన్న బిల్లులు విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శుల జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ - ఖమ్మం రహదారికి మోక్షం



*బోనకల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

సుదీర్ఘ కాల నిరీక్షణ తర్వాత బోనకల్–ఖమ్మం రహదారికి మోక్షం లభించింది. గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణం సాగించేటపుడు నరకయాతన అనుభవించే వారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పదించి మరమ్మతులు ప్రారంభించారు. 28 కిలో మీటర్ల దూరం ఉన్న ఈ రహదారి సగం మాత్రమే బాగుంది. మిగిలిన మొత్తంలో అడగడుగునా గోతులు ఏర్పడ్డాయి. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రూ.4.కోట్లతో రోడ్డును బాగు చేశారు. అప్పటి నుంచి రహదారిని పట్టించుకోలేదు. ఇటీవల బోనకల్, చింతకాని మండలాల్లో పర్యటించిన భట్టి విక్రమార్క దృష్టికి ఈ ప్రాంత వాసులు రహదారి సమస్యను తీసుకొచ్చారు. నాలుగు వరుసగా విస్తరించి హైదరాబాద్– విజయవాడ హైవేకు ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు వద్ద అనుసంధానం చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బంది పడకుండా మరమ్మతులు పూర్తి చేస్తామని, తర్వాత విస్తరణకు చేపడతామని డిప్యూటీ సిఎం మల్లు తెలిపారు. ఇటీవల రూ.4కోట్లతో మరమ్మతులు ప్రారంభించగా పనులు యుద్దప్రాతిపదికన నడుస్తున్నాయి. దీంతో ప్రయాణీకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



*మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణికి సంబందిత నోటిసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రమాధభీమా కల్పించాలని, నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయలని డిమాండ్ చేశారు. తదితర సమస్యలపై చేట్టిన సమ్మెలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. యూనియన్ నాయకులు కడారి రామస్వామి, కాగిత శ్రీను, ముత్యం మహేష్, కందుకూరు శ్రీను, వెంగళరావు, దూపటి శ్రీనివాస్, ఎస్.కె నజీర్, పుచ్చకాయల జగన్, జి.మురళి, పుష్పరాజ్ పాల్గొన్నారు.

## పాతర్లపాడులో మెగా పశువైద్య శిబిరం



*చింతకాని, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

పి.వి.నర్సింహారావు పశు యూనివర్శిటీ, ఆచారనయ ఎన్జీరంరగా పశు యూనివర్శిటీ ప్రొపెసర్లు, అధ్యాపకులు, వెటర్నరీ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం మెగా పశువైదనయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, గాలికుంటు వ్యాధి, సూడు పరీక్షలు, ఇతర జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అంతేకాకుండా మేకలు, గొర్రెలకు వైద్య సేవలు చేశారు. ఈ శిబిరంలో అత్యధికంగా పశులను తీసుకొచ్చి రైతులు పరీక్షలు చేయించారు. వెటర్నరీ అధికారులు, ప్రొపెసర్లు, అధ్యాపకులు సామూహికంగా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయడం వలన పాతర్లపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ అధ్యాపకులు ఉదయ్‌కుమార్, ఏడి శ్రీనిఎ ాసరావు, చింతకాని, నాగులవం వెటర్నరీ వైద్యులు రాంజీ, శ్రీహరి, గ్రామస్తులు కాంద్ర పిచ్చయ్య, తేలుకుంట్ల శ్రీనివాసరాఉవ, మద్దినేని పరిమిత నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, గోపాల మిత్ర తాత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి పందిళ్లపల్లి పాఠశాల విద్యార్థుల ఎంపిక

*చింతకాని, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

ఉరిమిళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీల్లో పందిళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పాఠశాల విద్యార్థులు డి.స్నేహ, ఎస్‌కె.సునయన అనే విద్యార్థులు పుస్తక సమీక్ష పోటీల్లో జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామ్మోహన్‌రావు అభినందించారు. అలాగే పిల్లలను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు మద్దినేని జ్యోతిని, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

## ఉపాధి హామీ పథకం ఆవిర్బావ దినోత్సవం




*ఎర్రుపాలెం,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన శ్రీశక్తి భవనం దగ్గర ఏర్పాటు చేసిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక దగ్గర ఈజీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీనవోలు, ఎర్రుపాలెం గ్రామంలో కూలీలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఎర్రుపాలెం మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం నందు 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ది అధికారి డి శిరీష పాల్గొన్నారు. అనంతరం ఈజీఎస్ పనులపై గ్రామస్దాయిలో జరిగని ఆడిట్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశంలను వెంటనే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రికార్డ్స్ అప్‌డేట్ చేయుటలో నిర్లక్ష్యం వహించిన పీల్డ్ అసిస్టెంట్లకు, పంచాయితీ సెక్రటరీలకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి శిరీష, ఎపీడీ పి వెంకటపతిరాజు, అంబుడ్స్ మెన్ కే రమేష్‌బుబు, విజిలెన్స్ సూపరింటెండెంట్ పవన్, ఎస్ఆర్‌పి రమేష్, ఎంపీడీవో బి శ్రీనివాస్, ఎంపీవో జి శ్రీలక్ష్మి, ఏపీవో ఈజీఎస్ కే నాగరాజులు పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది మెట్లు కూలీలు హాజరైనారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి2,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు వారివారి కుటుంబంలో అర్హత ఉన్న వారితో ఓటు నమోదు చేయించాలన్నారు.




## సక్కు-రంగమ్మ కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

*చింతకాని, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*



వందనం గ్రామానికి చెందిన బానోతు సక్కు-రంగమ్మ కుటుంబానికి రూ.10 లక్షల విలువ చేసే చెక్కును విద్యుత్ శాఖాధికారులు శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత సంవత్సరం మేకలను మేపేందుకు పొలంలోకి వెళ్లి సుబాబుల మధ్యలో విద్యుత్ తీగలు తగిలి సక్కు, రంగమ్మ దంపతులు అక్కడిక్కడే మృతి చెందారు. దీంతో వారి కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు ఏడిఏ, ఏడి కృషితో పదిలక్షల రూపాయల మంజూరు చేశారు. ఆ చెక్కును వారి కుటుంబానికి కోరుపల్లి శ్రీను, వెంకన్న, నీరుడు హరీష్ సమక్షంలో అందజేశారు.

## యుటిఎఫ్ సమావేశాలు జయప్రదం చేయండి



*చింతకాని, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

ఈ నెల 4న నేలకొండపల్లిలో జరిగే టిఎస్ యుటిఎఫ్ జిల్లా స్థాయి విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం చింతకాని మండలం అధ్యక్షుడు తోటకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఉదారపు నాగేశ్వరరావులు ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలను శుక్రవారం నాగులవంచ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చిన్నమండవ, సీతంపేట పాఠశాలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాస్థాయి విసృత కమిటీ సమావేశాలకు ముఖ్య అతిధులుగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు చావారవి, దుర్గాభవాని హాజరవుతారని తెలిపారు. విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తారని అనేక తీర్మానాల చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.కృష్ణ, కె.విజయ, కె.సునీల్ కుమార్, టి.కృష్ణవేణి, పిఎం ఉషాదేవి, కె.కవిత, ఎస్.సుచేత, ధర్మరాజు, ఆదాము, అంజాద్‌ఖాన్, పి.నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వర రావు, జెట్టి రాంబాబు, నాగులవంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, హరికృష్ణ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు వరం



*చింతకాని, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

ఉపాధి హామీ పథకం నిరుపేదల కూలీలకు వరమని డిఆర్‌డిఏ పిడి మెరుగు విద్యాచందన అన్నారు. మండల పరిధిలోని కొదుమూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలతో శుక్రవారం డిఆర్‌డిఏ పిడి మెరుగు విద్యాచందన కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భవించి నేటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం నిరుపేదల కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తేలూరి శ్రీనివాసరావు, ఏపిఓ, ఫీల్డు అసిస్టెంట్, గ్రామస్తులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.




# ఐసీడీఎస్‌కు బడ్జెట్ రూ.321 కోట్ల తగ్గించి అంగన్‌వాడీలను మోసం చేస్తుంది




**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఐసీడీఎస్ నడ్డి విరిచేలా ఏకంగా రూ.321 కోట్లు రూపాయలు నిధులు తగ్గించిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, నరాటి ప్రసాద్‌లు ఆరోపించారు. శుక్రవారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో జరిగిన మినీ అంగన్‌వాడీ టీచర్ల విజయోత్సవ సభలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో మహిళా శిశు సంక్షేమం ప్రధానం లక్షనయంగా మాతాశిశు మరణాలు లేని భారత్‌ను ప్రపంచంలో నంబర్‌వన్1గా నిలబెట్టే ప్రయతననం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేయకుండా గత బడ్జెట్‌లో రూ.21,521 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ.21,200 కోట్లు మాత్రమే కేటాయించారని, గతం కంటే రూ.321 కోట్లు తగ్గించారని ఆరోపించారు. జనాభా పెరుగుతుంటే బడ్జెట్ పెంచాలనే స్పృహ లేకుండా బడ్జెట్‌ను తగ్గించి ఐసీడీఎస్‌ను నీరుగార్చుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కలకు ఏఐటీయూసీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి సీతా మహాలక్ష్మి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె మణి, రెడినడ అరుణ, భూక్యా లిత, వేల్పుల మల్లికార్జున్, జమలయ్య, రమాదేవి, పాయం శ్రీలత, పోడెం అనీత తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయ కాలనీ సర్పంచ్‌కు సన్మానం



**చుంచుపల్లి, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** పదవీ కాలం ముగిసిన సందర్భంగా మండలంలోని రామాంజనేయ కాలనీ సర్పంచ్ సరిత జ్ఞానమూర్తి, పాలకమండలి సభ్యులను ఎంపీపీ బదావత్ శాంతి ఆధ్వర్యంలో సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, సెక్రటరీ ఇందిరా పాల్గొన్నారు.

## కార్పొరేట్ విధానాలతో దేశానికి ప్రమాదకరం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం సామాన్య, పేద ప్రజల సంక్షేమం పట్టించుకోవడం దుర్మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్‌లు విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలో అధజకారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదలందరినీ లక్షాదికారుల్ని చేస్తానని మాయమాటలు చెప్పి గదెనద ఎక్కిందన్నారు. కానీ పేద ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ప్రమాదకరమైన విధానాలు అవలంభిస్తోందని విమర్శించారు. పేదలకు ప్రజాపంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం నిధులు రూ.31 కోట్లు తగ్గించిందన్నారు. అదే విధంగా ఉపాధిహామీ పథకం నిర్వీర్యానికి బీజేపీ కుట్ర చేస్తోందని , రూ.2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించాలని, కాని ఈ బడ్జెట్‌లో రూ.87 వేల కోట్లతో పాటు మరో రూ.15 వేల కోట్లు మేర చేసి పనికి బకాయిలు ఉన్నాయని అన్నారు. మొత్తం లక్ష కోట్ల కేటాయించి ఈ ఏడాది రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రాంబాబు, సిద్దెల రాములు, కోట బాలకృష్ణ, సోల్తి రఘు, రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆత్మీయ తల్లికి చిరుసత్కారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**




పట్టణంలోని మేదరబస్తీ మురళీకృష్ణ రైస్‌మిల్ వెనుక ఉన్న సర్వజ్ఞాని ప్రార్ధన సహవాసం కాపరి, దైవజనురాలు కస్తూరి సుబ్బలక్ష్మి జన్మది వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రకృతి వైద్యులు సుగుణారావు దంపతులు పాల్గొని దైవజనురాలిని శాలువ కప్పి సత్కరించారు. మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సంఘస్తులు విశ్వేశ్వరి శ్రీనివాస్, సౌందర్య అనీల్, శివకుమార్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన జీఎం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** ఇండియన్ యోగా స్కూల్ వారి జాతీయ స్థాయి యోటీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను జీఎం పర్సనల్ బసవయ్య ప్రత్యేకంగా అభినందించారు. హెడ్డాఫీస్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం తనను కలిసిన విద్యార్థులతో మాట్లాడారు. ఈనెల 4వ తేదీన బెల్లంపల్లిలో జరిగే జాతీయస్థాయి యోగా ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొందిన ఆర్కిడ్స్, శ్రీచైతన్య భారతి స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనపర్చి పతకాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం సుశీల్‌కుమార్, ప్రభాకర్, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, పీఈటీలు లక్ష్మి, ఎం.కవిత, ఇందు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడిని వెంటనే అరెస్టు చేయాలి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



ఇల్లెందు సింగరేణి ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజుల నుంచి విద్యార్థినులను లైంగికంగా, శారీరకంగా వేదిస్తున్నటువంటి కీచక ఉపాధ్యాయుడిని వెంటనే పోక్సో చట్టం కింద అరెస్టు చేసి జైలుకు పంపాలని, ఉద్యోగం నుంచి తొలగించాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారురు. గత నెల 21వ తేదీన ఈ కీచక ఉపాధ్యాయుడి వేదింపులు తట్టుకోలేక విద్యార్థినులు అందరూ ఆందోళన నిర్వహించినా ఇంత వరకు సింగరేణి ఎడ్యుకేషన్ జీఎం చరనయలు తీసుకోకపోవడం తీవ్రమైన అన్యాయమన్నారు. ఇలాంటి వారిని కమిటీలు వేసి కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, వేదిం పులపై కమిటీ వేశామని విచారణ రిపోర్టు రావాలని యాక్షన్ తీసుకో కుం డా కాలయాపనచేయడం తగదని వెంటనేయాక్షన్ తీసుకోవాలని అన్నారు.

## ఉచిత వృత్తిశిక్షణా తరగతులు ప్రారంభం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని ఎన్‌టీఆర్ నగర్ కాలనీ, పీవీ నరసింహారావు కాలనీలో ఉచిత వృత్తి శిక్షణా తరగతులను ప్రారంభించారు. సేవా సేమితి అధ్యక్షురాలు మధురవాణి శాలెంరాజు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సింగరేని సేవా సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్దిని చేకూర్చుకోవాలన్నారు. వారు ఈ శిక్షణా తరగతులకు శ్రద్ధగా క్రమశిక్షణతో, ఆసక్తితో హాజరై నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, జేవీఆర్‌వోసీ సీనియర్ పీవో దేవదాస్, దుర్గ, సరళ పాల్గొన్నారు.

## కేంద్రం బడ్జెట్ కార్పోరేట్ అనుకూల బడ్జెట్

**జూలూరుపాడు, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరర్ధక, యువజన వ్యతిరేక బడ్జెట్ అని అఖిలభారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి షేక్ చాంద్‌పాషా ఖండించారు. యువజన, విద్యార్థి వ్యతిరేక బడ్జెట్, కార్పోరేట్ అనుకూల మోడీ విధానాలు నశించాలని అన్నారు. ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని, ఉద్యోగ కల్పన రంగం ఉద్యోగాలు లేని రంగంగా మారిందని వాపోయారు. మోడీ ప్రభుత్వ తొలి ఏడేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని, ఆ తర్వాత దాదాపు మూడేళ్లు కరోనా మహమ్మారితో సరిపోయిందని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్‌కు పతనం తప్పదని హెచ్చరించారు.

## మహాసభ అధ్యక్షులు అమరవాదిని కలిసిన కొదుమూరి బ్రదర్స్

**జూలూరుపాడు, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణను గురువారం చింతల్ బస్తీలోని వమాసభ కార్యాలయంలో కొదుమూరి బ్రదర్స్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొదుమూరి కోటేశ్వరరావు, కొదుమూరి దయాకర్ రావులు సన్మానించారు. మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధి, సభ్యత్వ నమోదుపై చర్చించారు. నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు మరింత కృషి చేయాలని కోరారు.

## త్రివేణిలో ఘనంగా క్రీడాదినోత్సవం



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా నిర్వహిం చారు.ఎస్సై సంతోష్‌కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిం చారు. విద్యార్థులు మానసిక, శారీరక వికాసానికి ఆటలు తోడ్పడతాయని, శారీరక దారుఢ్యం వల్ల మానసికంగా విద్యార్థులు దృఢంగా ఎదుగుతారని అన్నారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్ , వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



## ప్రత్యేక పాలన షురూ...
## - పంచాయతీల్లో బాధ్యతలు చేపట్టిన స్పెసల్ ఆఫీసర్లు

- 18 పంచాయతీలకు 12 మంది ప్రత్యేక అధికారులు



చుంచుపల్లి, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చింది. గురువారంతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండటంతో ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారమే బాధ్యతలు స్వీకరించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఇందులోభాగంగా చుంచుపల్లి మండలాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, డీటీ, అర్ఐ, ఇంజనీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా ఉన్నతాధికారులుగా నియమించారు. కాగా గురువారం సాయంత్రమే సర్పంచ్‌లు ఆధీనంలో ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి విధితమే. చుంచుపల్లి మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గాను 12 మంది ప్రత్యేక అధికారులను కేటాయించారు. శుక్రవారం నుంచి స్పెసల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలు నడవనున్నాయి. మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, శ్రీ ఇంక్లైన్ పంచాయతీలకు స్పెసల్ ఆఫీసర్‌గా ఎంపీవో గుంటి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.




## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి: కొత్వాల

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:



కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ బడ్జెట్‌లో ఎలాంటి కొత్త సంక్షేమ పథకం గురించి ప్రస్తావించలేదని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజల నడ్డివిరిచేలా ఉందన్నారు. వ్యవసాయానికి, రైతులకు ఎలాంటి ప్రయోజనాలు చేర్చలేదన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం: తోట దేవీప్రసన్న



కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పోయి అన్ని వర్గాల ప్రజలకు అండదండ ఇచ్చేది కాంగ్రెస్‌ప ఆర్టీయే అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. రాష్ట్రంలో 54 శాతం పైబడి ఉన్న బీసీల వాటా కోసం గతంలో కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేసి బొమ్మలాగా ఉన్నారే తప్ప ఏమీ చేయలేదని, ఇప్పుడు నవ్వు తెప్పించే విధంగా కవితక్క బీసీల గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యం కలుగుతుందని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని పూలే విగ్రహం ఇప్పుడు గుర్తొస్తా ఉన్నది వీళ్ల కపట ప్రేమకి బలి పశువు అయ్యే వాళ్లు ఎవరూ లేరు ముందు అది తెలుసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణి, జమున, నరినసంగోలు, శ్రీలక్ష్మి, సావిత్రి, అనిత, వెంకటలక్ష్మి, విజయ, జానకీ, అరుణ, లక్ష్మి, సుమలత, సరిత, వీన, పద్మ, విజయ పాల్గొన్నారు.

## నేడు ప్రకాశం స్టేడియంలో వెంకటేశ్వర స్వామి కల్యాణం, పుష్పయాగం



కొత్తగూడెం, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:

వికాస తరంగిణి కొత్తగూడెం, భక్తాగ్రేసా మిత్రబృందం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం, పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్షుడు డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక ఐఎంఏ హాల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజియర్ స్వామి మంగళా శాసనములతో వారి సమక్షంలో జియర్ స్వామి అర్చక వేద పండితులచే ఈ కార్యక్రమం జరగనుందని అన్నారు. అశేష భక్తజన సమూహా సమక్షంలో రంగరంగ వైభవంగా దిగ్విజయంగా స్వామివారి ప్రవచనాలతో కల్యాణ మహోత్సవం ఉంటుందని, మరింత సమాచారం కోసం 9394624854, 9573686061 నంబర్లను సంప్రదించాలని కోరారు.




## సర్పంచ్‌లకు సన్మానం


చంద్రుగొండ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:



తాజాగా మాజీలైన మండలంలోని సర్పంచ్‌లకు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలతో సత్కరించారు. 14 పంచాయతీల సర్పంచ్‌లకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీలు దారా వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో రేవతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు అప్పారావు మృతి

చంద్రుగొండ, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:



మండలంలోని ఇమ్మడి రామయ్య బంజరకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశబోయిన అప్పారావు (68) శుక్రవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం క్షీణించి తుదిశ్వాస విడిచారు. మాజీ దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మాజీ మంత్రులు జలగం ప్రసాదరావు, వనమా వెంకటేశ్వరరావుల అనుచరుడిగా ఉంటూ ఆయన రాజకీయాలు చేశారు. ఆయన కుమారుడు కేశబోయిన నర్సింహారావు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సేవాదళ్ జిల్లా అద్యక్షుడిగా ఉన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## నా ఉద్యోగం నాకు ఇప్పించండి... ఉన్నతాధికారులు కనికరించండి....

### విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమైన బాధితురాలు భూలక్ష్మి

ఖమ్మం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

నా ఉద్యోగం నాకు ఇప్పించి నా కుటుంబానికి అండగా ఉండాలని పోలెపొంగు భూలక్ష్మి జిల్లా ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకున్నారు. 2002వ సంవత్సరంలో ఎంప్లాయిమెంట్ కార్డుపై 4వ తరగతి ఉద్యోగినిగా అవకాశం ఇచ్చారని, వియం బంజర్‌లోని బీసీ బాయ్స్ హాస్టల్‌లో పనిచేసి అక్కడి నుంచి భద్రాచలం ఐటీడీఏకు బదిలీ చేస్తే అక్కడ జాయిన్ చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణ జరిపి ఉద్యోగం ఇప్పించాలని ఖమ్మం నగరం బుర్హాన్‌పురంకు చెందిన పోలెపొంగు భూలక్ష్మి కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూలక్ష్మి మాట్లాడుతూ.... ఎస్సీ కులమునకు చెందిన నాకు 2002వ సంవత్సరంలో ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా 4వ తరగతి ఉద్యోగినిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. మధిర, వీఎం బంజర బాయ్స్ హాస్టల్‌లో పనిచేశానని అక్కడి నుండి భద్రాచలం ఐటీడీఏకు బదిలీ చేస్తే అక్కడ జాయిన్ చేసుకోవడం లేదని ఆరోపించారు. గత కొన్నెళ్ళుగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని, పిల్లల పోషణకు కూలి పని చేస్తున్నానని, తన బాదను అర్దం చేసుకొని జిల్లా అదికారులు స్పందించి ఉద్యోగం ఇప్పించ నా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

.........

## డీసీఎంఎస్ చైర్మన్‌ను సన్మానించిన కేటీపీఎస్ 327 నాయకులు



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర మార్కెటింగ్ సహకార సొసైటీకి నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావుకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీకి చెందిన పాల్వంచ కేటీపీఎస్ 327 యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో శుక్రవారం నాయకులు ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ అబ్దుల్ మజీద్, సాదం రామకృష్ణారావు, జాలె కరుణాకర్‌రెడ్డి, బిక్షపతి, సత్తెయ్య, ఇంద్రసేన, లెనిన్, శ్రావణ్, భాస్కర్, జామ్లా నాయక్, పోతురాజు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో ధర్మకర్తల మండలి చైర్మన్ మహిపతి రామలింగం, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవకవి ప్రజాగాయకుడు గద్దర్ జయంతి




పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 2 - ప్రభాతవార్త:

విప్లవ కవిగా, ప్రజాగాయకుడిగా నంది అవార్డు గ్రహీత గద్దర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్థానిక పాకాలపాటి కృష్ణయ్య కళాభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాషా, ఖాసీం, ఎల్లయ్య, గోవర్ధన్, మీరా పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఆళ్లపాడు



## పాలనలో తనదైన ముద్ర వేసిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు
## సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**బోనకల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

బోనకల్ మండలం ఆళ్లపాడును అభివృద్ధి పథంలో నడిపించి పాలనలో తనదైన ముద్ర వేశారు సర్పంచ్ మర్రి తిరుపతిరావు. సర్పంచ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన సర్పంచ్ పదవిని వమ్ము చేయకుండా అంకిత భావంతో పూర్తికాలంగా తన బాధ్యతలు నిర్వర్తించినట్లు తెలిపారు. విమర్శలు, ఆత్మవిమర్శలు ఉన్నా వాటిని సరి చేసుకుంటూ అందరి సహకారంతో తన కర్తవ్యాన్ని సరి చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించి పని చేసినట్లు తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలను అధిగమిస్తూ ఆటంకాలు, ఎదిరింపులు వచ్చినప్పటికీ పంతాలకు పోకుండా గ్రామాభివృద్ధికి, ప్రజల మంచి కోసం తనవంతు కృషి చేసినట్టు తెలిపారు. నిధులు లేమి ఉన్నా పంచాయతీ నిధుల ద్వారా కొన్ని సిసి రోడ్లు, డ్రైనేజీ, ఎన్ఆర్ ఈజీఎస్ నిధులను పంచాయతీ సహకారంతో ఎక్కువ సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా అంతర్గత రోడ్లు మిగిలే ఉన్నాయన్నాని, వాటిలో ప్రధాన సమస్యగా ఉన్న రోడ్లు రైస్‌మిల్లు రోడ్డు, బిసి కాలనీలో రోడ్లు, దాసరి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద డ్రైనేజీ, మరీదఉ శ్రీను ఇంటి వైపు రోడ్డు, డ్రైన్, చెరువు రోడ్డు పక్కన రోడ్లు కోత లేకుండా సైడ్‌వాల్ ఏర్పాటు చేసుకోవడం కోసం ఊరిలో అంతర్గతంగా మిగిలి ఉన్నప్పటికీ ప్రధానమైనవిగా గుర్తించి వచ్చే బడ్జెట్ ప్రణాళికలో తయారు చేసుకోవడం జరిగిందన్నారు.

కొన్ని విపత్కర పరిస్థితుల్లో రెండు సంవత్సరాల పాటు కరోనాను ఎదిరించే దానిలో ముందు ఉన్నాం. ఈ కరోనా తనకు ఒక గుణపాఠం లాంటిందన్నారు. భయంకరమైన పరిస్థితుల్లో ఈ కోనా గ్రామంలో ఒక అలజడి వాతారణం సృష్టించిందన్నారు ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడంలో ముందు ఉన్నామన్నారు. అందుకు కారణం ప్రభుత్వ డాక్టర్ శ్రీకాంత్ అని, ఆయన ముందుండి ధైర్యం ఇచ్చారన్నారు.

ఎఎన్ఎం, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు, పంచాయతీ సిబ్బంది సహకరించారని అన్నారు. వారి సేవలు అమోఘం అన్నారు. గ్రామంలో ఆశాలతో టెస్టులు చేయిండంలో చర్చాయనీయాంశం అయిందన్నారు. బాధితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ప్రత్యేకగా గ్రామంగా గుర్తించిన మధర్ థెరిస్సా నేషనల్ థిలాజికల్ సంస్థ వారు గ్రామానికి ఉత్తమ అవార్డును అందించారు. ఇదో చేదు, తీపి జ్ఞాపకంగా మిగిలిందన్నారు. గ్రామంలో హెల్త్ సెంటర్ లేనందుకు డాక్టర్లతో క్యాంపులు నిర్వహించి ప్రజలు వైద్య సేవలు అందుబాటులో తెచ్చామన్నారు. తూము ప్రకాశరావు ట్రస్టు, మమత మెడికల్, శ్రీలేఖ హస్పిటల్ వారి క్యాంపులు, కంటి వెలుగు ప్రజలక ఎంతో ఉపయోపడ్డాయన్నారు. కరోనా సమయంలో రైతులు పంటలు అమ్ముకునేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుని 200 మంది పంటలు అమ్ముకునేలా అనుమతులు తీసుకన్నట్లు తెలిపారు.

విద్యపై ప్రత్యేక శ్రద్ద కనబరిచి పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. విద్యార్థులుచదవులో ముందు ఉండేలా కృషి చేసినట్లు తెలిపారు. హాజరు శాతం తగ్గకుండా ఉపాధ్యాయులకు హాజరు శాతం పెంచేలా సాయం చేసినట్టు తెలిపారు.

75వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహిచండం తీపి గుర్తు అన్నారు. సహకరించిన హెచ్ఎం, పిఇటి, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు. పాఠశాల క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి గ్రామ యువకులు పోలీసు ట్రైనింగ్ కు ఉపయోపడేలా సహకరించినట్లు తెలిపారు. అంగన్‌వాడీలో వివిధ కార్యక్రమాలు పాల్గొని ప్రోత్సహించినట్లు తెలిపారు. మహిళలకు జన శిక్షణ సంస్థాన్ వారిచే కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేళం శ్రీనివాసరావు యాదవ్‌తో కొంత ఆర్థికా సాయంతో 40 మందికి కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. తాగునీటికఇ మిషన్ భగీరథ ప్రభుత్వ బాధ్యత దృష్టితో కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి నల్లా వారందరికీ తాగునీరు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. ట్యాంకులు శుభ్రపరుస్తూ నీళ్లు రాని రోజు బోర్ల ద్వారా మంచినీరు అందేలా చేసినట్లు తెలిపారు. ఆళ్లపాడు గ్రామానికి మంచినీటి దశాబ్ద వారోత్సవాల్లో ఉత్తమ గ్రామ అవార్డు వచ్చినట్లు గుర్తు చేశారు. వీధిలైట్లు ఎప్పటికపుడు వెలిగేలా చూశామన్నారు. దాతల సహకారంతో ప్రధానకూడళ్లలో లైట్ల ఏర్పాటు చేశామన్నారు. లైట్లు లేని బజారులో కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి లైట్లు పెట్టినట్లు తెలిపారు. గ్రామంలో కుక్కల బెడల లేకుండా చేసినట్లు తెలిపారు.

సాగునీరు విషయంలో సాగర్ నీరు మన గ్రామంలో చివరి ఆయకట్టు భూములుగా ఉన్న ప్రతి సంవత్సరం జరిగే తంతుగా నీళ్ల అందని పరిస్థితిలో గ్రామంలో పెద్ద రైతులు కౌలుకు ఇచ్చే పరిస్థితి నుంచి చిన్న, సన్న కారు , పేద రైతులు అయి ఉండి పొలాలను కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఎంతోమంది ఉన్నారన్నారు. మొక్కజొన్నఎండిపోయే పరిస్థితుల్లో రైతులు బాధలపై ఎన్ఎస్‌పి కార్యాలయం ముందు 18 గంటల పాటు అమరణ దీక్ష చేసి ఉన్నతాధికారులను కదిలించి మొక్కజొన్న రైతులు కాపాడుకునేలా చేశామన్నారు. విపత్కర పరిస్థితుల్లో రైతులకు నష్టపరిహారం అందేలా రైతులతో కలసి ఆందోళనకు దిగి ప్రభుత్వం దిగి వచ్చేలా చేసినట్లు తెలిపారు. అందుకు సహకరించిన రైతులకు, రాజకీయ పార్టీల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామంలో మలేరియా, డెంగ్యూ, కరోనా వంటి వ్యాధులు రాకుండా ప్రభుత్వం ద్వారా మందులు సరఫరా అయ్యే మందులు ఆశాలు, గన్‌వాడీలు, విఓ, పీల్డు అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులచే ఇంటింటికి పంపిణీ చేయించినట్టు తెలిపారు. గ్రామంలో ర్యాలీలు చేసి ప్రజలు అవగాహన కల్పించామన్నారు.

డ్రైనేజీల్లో ఎప్పటికపుడు చెత్త, చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచినట్లు తెలిపారు. హిందూ స్మశాన వాటిక, డంపింగ్ యార్డు, చెత్త సేకరణ, క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం నర్సరీల పెంపులో గ్రామ పెద్దల సహకారం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉనన్న పెద్దబావిని ఎప్పటికపుడు శుభ్రం చేసుకోవడం తో గ్రామంలో కర్మకాండలు ఉపయోపడేలా చేశామన్నారు. పారిశుధ్యంపై జాతీయ స్థాయిల ఉత్తమ పంచాయతీ అవార్డు వచ్చినట్లు తెలిపారు. గ్రామంలో

రైతు బంధు, పిఎం కిసాన్ రైతులకు ఇకేవైసిలు చేయించడంలో గ్రామపంచాయతీలో మీ సేవ ఏర్పాటు చేసి 370 మంది రైతులకు చేయించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ఏఈఓల కృషి ఉందన్నారు.

ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లింకేజీ లేక ఇబ్బంది పడుతుంటే గ్రామంలో ఆధార్‌ఆప్‌డేట్ చేయించడంలో ఉందు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తోడ్పాటు ఎంతో ఇచ్చారన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పోయినా వెంటనే కొత్తవి ఏర్పాటు, అర్ధరాత్రి అయినా విద్యుత్ సరాఫరాలో సిబ్బంది సహకారం చాలా ఉందన్నారు. రైతు రుణాల పట్ల బ్యాంకు మేనేజర్లు రైతులు వద్దకు వచ్చిన సబ్సిడిలపై అవగాహన కల్పించామన్నారు.

పట్టాదారు పుస్తకాల కోసం రైతులకు సరైన పద్దతిలో విఆర్ఓ లనిర్లక్ష్యం చేయడంతో కొంతమందికి రావల్సిన అవసం ఉందన్నారు దేవాయలం భూమి మీద కొన్ని









అపోహలు ఉండడంతో దీని పరిష్కారం కోసం అన్ని పార్టీల సహకారంతో విభేదాలు తొలగించున్నటు తెలిపారు. ఈ ఐదేండ్లపాటు తనకు సహకరించిన గ్రామస్తులకు హృదయపూర్వక ధన్యవ ాదాలు తెలిపారు. మళ్లీ ఎన్నికలు జరిగే వంకు అధికారుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటామని, పంచాయతీకి సహయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలి

## -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**

మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన గిరిజన మహిళలకు సఖి-వన్ స్టాప్ కేంద్రం ద్వారా స్త్రీలపై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న, అన్యాయాలు, అవమానాల గురించి కులం కుశంగా అర్థమయ్యే రీతిలో సఖి సెంటర్ కౌన్సిలర్‌లు తెలియజేసి గిరిజన మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సఖి సెంటర్ మహిళలకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో సఖి-వన్ స్టాప్ సెంటర్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. ఏజెన్సీ ఏరియా పరిధిలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న, నిరక్షరాసుల్యైన ఆదివాసీ గిరిజన మహిళలు, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక, సాంప్రదాయాలు, కులం




కట్టుబాట్లు, పాటించడంలో ముందుంటారని, కానీ కొన్ని గ్రామాలలో మహిళలు ముఖ్యంగా నిరక్షరాస్యులు బయట ప్రపంచాన్ని అర్ధం చేసుకోకుండా చాలా అవమానాలకు గురి అవుతూ ఉంటారని, అటువంటి వారిని గుర్తించి వారికి సఖీ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు వారికి తెలియజేసి, వారిలో స్ఫూర్తి నింపి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొనే విధంగా వారిలో స్ఫూర్తి నింపాలని ఆయన అన్నారు. ముందుగా మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాలకు వెళ్ళినప్పుడు గ్రామంలోని పెద్దలను, యూత్‌కు సంబంధించిన యువకులను కలిసి, వారికి ఈ సఖి కేంద్రం ద్వారా చేపట్టబోయే అవగాహన కార్యక్రమాలు గురించి వారికి తెలియజేసి, వారి ద్వారా గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పిస్తే తప్పకుండా ఆ మహిళలు చైతన్యవంతులు అవుతారని అన్నారు. అనంతరం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సఖి-వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ.. 2015వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన సఖి కేంద్రాలను, రాష్ట్రంలోని జిల్లాలలో ప్రారంభించారని, ఈ కేంద్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో స్త్రీలు అనేక రకాలుగా కుటుంబ హింస, వరకట్న వేధింపులు, పరువు హత్యలు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, వ్యాపారపరమైన లైంగిక దోపిడీ, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా వంటి హింసల నుండి స్త్రీలను కాపాడుకునే ప్రయత్నంలో కుల, మత, వర్గ, విద్య, ఆర్థిక స్థితి, వివాహ, జాతి విభేదములకు అతీతంగా సఖి కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ముఖ్యంగా సఖి కేంద్రం నందు అత్యవసర పరిస్థితులలో బాధిత మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, న్యాయ సేవలు, కౌన్సిలింగ్ సేవలు, తాత్కాలిక వసతి కల్పిస్తున్నామని, అత్యవసర పరిస్థితులలో ఉచిత వాహన సదుపాయం కూఆ కలదని, ప్రత్యేక పరిస్థితులలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కూడా కలదని, బాధిత మహిళలు హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేసి సఖి కేంద్రం ద్వారా సదుపాయాలని పొందుటకు అవకాశం కల్పించామని, ప్రస్తుతం జిల్లా కలెక్టర్, మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ భద్రాద్రికొత్తగూడెం వారి సహకారంతో జాగృతి సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామని ఆమె పీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభశ్రీ, ఫిజికల్ కౌన్సిలర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మంకు తృతీయ స్థానం

**రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినీలను అభినందించిన కలెక్టర్ వీపీ గౌతమ్**

**స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌కు అభినందనలు వెల్లువ**



**ఖమ్మం,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ః**
ఖమ్మం శ్రీనగర్ కాలనీలో రెజొనెన్స్ స్కూల్ విద్యార్థినీలు జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలను సాదించారు. డి శ్రీవల్లి 9వతరగతి, జి గాయత్రి 9వ తరగతి దక్షిణ భారత స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేశారు. జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో నిలచిన రెజొనెన్స్ స్కూల్ విద్యార్థినీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ, జిల్లా సైన్స్ అధికారి జగదీష్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా నుంచి దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్రమైన పోటీని ఎదురుకొని బేబీ మానిటరింగ్ సిస్టమ్‌తో ఎంతోమంది తల్లిదండ్రులకు తమ శిశువులను పర్యవేక్షించుకొని గొప్ప సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సెన్సార్లను కనిపెట్టి ఇంత చిన్న వయస్సులోనే సైంటిపిక్ ఆలోచనలతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొని జిల్లాకు గౌరవం తీసుకురావడం గొప్ప విశేషమన్నారు. విద్యార్థి దశలోనే సైంటిపిక్ అప్రోచ్‌తో సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగోనేలా ప్రయత్నాలు చేస్తూ ఉండాలని, విద్యార్థులను దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్ళేలామంచి అవకాశాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కూడా శ్రీవల్లి, గాయత్రిలు ఎన్నిక కావాలని అభినందనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్ కొండ శ్రీదర్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ మాట్లాడుతూ... ధక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ బహుమతి సాదించిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థినీలను అభినందించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.... దక్షిణ భారత బాలల వైజ్ఞానికి ప్రదర్శనలో తృతీయ స్థానాన్ని పొంది జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థినీలు నిలబడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, సైన్స్ ఉపాధ్యాయులు పి హరిబాబు, బి హరికృష్ణలు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**5నుండి ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకప్**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ః**
ఈ నెల 5 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకప్ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వీఎం గౌతమ్ శుక్రవారం తెలిపారు. కలెక్టర్ నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. బ్యారికెటింగ్, భద్రత తదితర అన్ని ఏర్పాట్లు చేసి ఫస్ట్ లెవల్ చెకప్‌కి చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీఐఎల్ ఇంజనీర్ల, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 5 నుండి 10 రోజుల పాటు ఈవిఎంల తనిఖీ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న ఐటిడిఏలోని స్క్రాఫ్ సామాన్ల వేలంపాటు



**భద్రాచలం ప్రభాతవార్త:**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం నందు పనికిరాని(స్క్రాప్) సామాన్లు ఈనెల 10వ తేదీన బహిరంగ వేలం పద్ధతిన అమ్మకమునకు ఉంచబడినవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మకమునకు ఉంచబడిన పాత సామాన్లు కంప్యూటర్ చైర్స్, ఆఫీస్ జెట్ ప్రింటర్, ప్రింటర్ కం ప్యాక్స్, ట్యూబ్ లైట్ ఫ్రేమ్స్, యుపిఎస్, మానిటర్స్, ప్లాస్టిక్ చైర్స్, ఎగ్జిక్యూటివ్ చైర్స్, ఓల్డ్ వుడెన్ బోర్డ్స్, బ్లూ స్టార్ వాటర్ ఫిల్టర్, కంప్యూటర్ కీబోర్డ్, క్యాటరేజేస్, కెనాన్ జిరాక్స్ మిషన్, ఆఫీస్ టేబుల్, ఎక్స్పైడ్ బ్యాటరీ, మౌస్, స్మాల్ యుపిఎస్, రౌటర్ అండ్ అడాప్టర్, ఏసీ డోర్స్, ఐరన్ చైర్స్, సిపియుఎస్(ఓనీన క్యాబినెట్), సిపియుఎస్(విత్ మదర్ బోర్డ్స్), స్కానర్స్, కలవని ఆయన అన్నారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిన వారు రూ.10వేలు ధరావతు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ రూపంలో ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారు పేరున తీసుకొని దరఖాస్తు ఫారంనకు జతపరిచి ఈనెల 10వ తారీకు మధ్యాహ్నం 1 గంట లోపల ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ వారి కార్యాలయంలో సమర్పించాలని, వేలంపాట అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి ప్రారంభిస్తారని, దరఖాస్తు ఫారం ఒక్కంటికి రూ.10వేలు చొప్పున చెల్లించి భద్రాచలం, ఐటీడీఏ కార్యాలయం నుండి పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి 5 గంటలలోపు ఈనెల 3 తేదీ నుండి 9వ తేదీ వరకు పొందగలరని, సదర్ పాత సామాన్లను తనిఖీని పని దినములలో ఐటీడీఏ కార్యాలయంలో చూసుకోగలరని, పై కార్యాలయం నుండి మిగతా వివరములు, నిబంధనల గురించి తెలుసుకోవాలనుకునే వారు 6302748692, 9948025774 ఫోన్ నెంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

## బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**-డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి**

**భద్రాచలం, ప్రభాతవార్త:**
బాలికలు క్రమశిక్షణగా మెలిగి చక్కని పరీక్ష ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిప్యూటీ సీఈఓ భద్రాచలం మండల స్పెషల్ ఆఫీసర్ బి.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. భద్రాచలం గిరిజన గురుకులంలో శుక్రవారం నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ముగింపు వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు ఇప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా సమాజాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగుతారని తెలిపారు. తాను కూడా మారుమూల ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలో జన్మించి గ్రూప్-1 సాధించినట్లు పిల్లలకు వివరించారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ.. పది రోజులపాటు నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం తమ పాఠశాల పిల్లలకు ఎంతగానో ఉపకరించిందని తెలిపారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు దోహదపడతాయని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల చరిత్ర అధ్యాపకులు తోటమల్ల బాలయోగి ఈ సందర్భంగా పాడిన పాట పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సరస్వతి, వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామ్ కౌన్సిలర్‌లు వంశీక, శైలజ, హారిక, చైత్రిక, జాహ్నవి, ప్రియ, మనోజ, స్వాతి, కాత్యాయని, సోనాలి, సాయి శృతి తదితరులు పాల్గొన్నారు.






## గవర్నర్‌కు పొంగులేటి దంపతులు శుభలేఖ

**- నా సోదరుడు కుమారుడి వివాహానికి రండి**

**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 02:**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సుందర్‌రాజన్ ను శుక్రవారం రాజ్‌భవన్‌లోని ఆమె నివాసంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాదురి దంపతులు శుభలేఖను స్వయంగా వెళ్లి అందచేశారు. నా సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కుమారుడు లోహిత్‌రెడ్డి వివాహవేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించాలని కోరారు.

## సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో మర్యాద పూర్వక కలయిక

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 02:**



రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తుమ్మలపల్లి శ్రీహరిని శుక్రవారం మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో మర్యాద పూర్వక కలయికతో పాటు పుష్పగుచ్చాలు అందచేసి అభినందనలు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాణోతు కోటేశ్‌నాయక్ సమక్షంలో సిఐను స్టేషనులో స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్యాతండా గ్రామశాఖ అధ్యక్షులు అజ్మీరా మంగీలాల్, జతియాతండా అధ్యక్షులు బానోతే మోహన్, వాంకుడోత్ చందర్‌నాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఈ నెల 12న అప్రెంటిస్ మేళా..

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2ః**
ఈ నెల 12 మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీఐ పూర్తి చేసిన యువత కోసం నిర్వహిస్తున్న అప్రెంటిస్ మేళాలో పాల్గొన్నాలని అన్నారు. జిల్లాలో ఐటీఐ పూర్తి చేసి యువతి, యువకులుఅప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అప్రెంటిస్ మేళా కోసం జిల్లాలోని సింగరేణి సంస్థ, ఐటీసీ బీపీఎల్, ఫీంమకేంతో పాటు హైదరబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు, ఐటీఐ పూర్తి చేసి అప్రెంటిస్ చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# పంచాయతీ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ శంకర్

## ఇక పల్లె పాలన ప్రత్యేకం

కరకగూడెం,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల్లో ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచులు.పాలకవర్గాల పదవీకాలం ముగిసింది.గ్రామాలను అభివృద్ధి బాటలోనడిపిన సర్పంచులు తమదైన ముద్రవేసుకున్నారు. ఇప్పట్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే పరిస్థితులు లేక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించింది.గ్రామ పంచాయితీల పాలక వర్గాలు పదవీకాలాన్ని పొడగించాలన్న సర్పంచుల అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చడంతో ప్రత్యేకాధికారుల పాలనకు మార్గం సుగుమమైంది పాలక వర్గాల పదవీకాలం ముగుస్తున్నా ఎన్నికలు నిర్వహించక పోవటాన్ని సవాల్ చేస్తూ కొందరు సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై విచారణ చెపట్టిన హైకోర్టు పదవీకాలం పొడగించాలనే అభ్యర్థనను తిరస్కరించింది.తదుపరి విచారణను వాయిదా వేయటంతో గ్రామ పంచాయితీల్లో ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం



మొగ్గుచూపింది. కరకగూడెం మండలంలో శుక్రవారం నాడు అధికారులు భాధ్యతలు స్వీకరించారు. కొత్త పాలకవర్గాలు కొలువుదీరేవరకు పాలన కొనసాగించనున్నారు. పల్లెపాలనలో అధికారలు తమదైన ప్రత్యేకత చూపాలని,ప్రగతి మార్గంలో తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు..

### ప్రజల అవసరాలకు అనుగునంగా ముందుకెళ్తాం

### ఎంపీడీఓ శంకర్ కరకగూడెం

సర్పంచుల పదవీకాలం ముగియటంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వీరి పర్యవేక్షణలో గ్రామ పాలన సాగుతందింది.ప్రజావర్గాలకు అనుగుణంగా ముందుకు వెళ్తాం

# సమస్యలు పరిష్కరించాలి

## -మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసి

## బ్రాంచి ఉపాధ్యక్షులు వి. కృష్ణంరాజు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. కృష్ణంరాజు అన్నారు. ఆయన శుక్రవారం ఏరియా కేసీహెచ్‌పీ డీజీఎం మధన్‌నాయక్‌తో ప్రత్యేకం సమావేశమై కార్మికుల సమస్యలపై చర్చించారు. ప్రధానర సీఎస్‌పీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య రెండు గంటల ఓటీని పునరుద్ధరించాల కోరారు. ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నామా వెంకటేవ్వరరావు, సీహెచ్ గట్టయ్య, బానోత్ కృష్ణ, రాములు, కరుణాకర్, రవి, రామారావు, వెంకటరత్నం, రవివర్మ, సంతోష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు యూటీఎఫ్ నూతన సంవత్సర పాకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తొలుత ఉపాధ్యయులు సమస్యలపైన మణుగూరు మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎప్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి, రత్నప్రసాద్, వజ్జా కృష్ణ మూర్తి, పద్మ, వసంతరావు, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఐఏఎస్ కే.వీ.రమణాచారికి టీటీడీ, భద్రాచలం ప్రసాదం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ కార్యనిర్వహణాధికారి, తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారు, బ్రాహ్మణ సంఘం పరిషత్ చైర్మన్ డా. కే. వీ. రమణాచారి ఐఏఎస్‌కు టీటీడీ హెచ్‌డీపీపీ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య, కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి గురువారం హైద్రాబాద్‌లో టీటీడీ, భద్రాచల ప్రసాదాన్ని ఆయనకు అందించారు. డా. కే. వీ. రమణాచారి 72వ జన్మదినం సందర్భంగా కిన్నెర ఆర్ట్స్ థియేటర్ వారి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని శ్రీశృంగేరీ శంకరమఠం నల్లకుంటలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డా. కే. వీ. రమణాచారిని కళాకారుడు నాగేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి టీటీడీ దయనందిని ప్రసాదం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు అందించారు. 46వ కిన్నెర ఆర్ట్స్ థియేటర్ ప్రోగ్రాం అధ్యక్షుడు డా. ఆర్. ప్రభాకర్‌రావు ఐపీఎస్ కార్యదర్శి మద్దాలి రఘురాం, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

## -మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2 :



ఈ నెల 16న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ నాయకులు తెలిపారు. మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వభించారు. ఇప్పటికే ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. మణుగూరు ఏరియాలో పనిచేసే సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మె పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి సంఘాల నాయకులు ఏ. మంగీలాల్, ఆర్. లక్ష్మీనారాయణ, వెలగపల్లి జాన్, జీవీ. వెంకటేశ్వర్లు, గద్దల శ్రీనివాస్, జానయ్య, రాయల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డాక్టర్ల నిర్లక్ష్యంతోనే రిటైర్డ్ కార్మికుడు మృతి

## -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి2 :



సింగరేణి డాక్టర్ల నిర్లక్ష్యంతోనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ముసిని నాగేశ్వరరావు మృతి చెందినట్లు, దీనికి సింగరేణి వైద్య అధికారులు, సూపరిండెంట్ బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణం సుందరయ్య నగర్‌లో ముసిని నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనవరి 31న బుధవారం ముసిని నాగేశ్వరరావుకు చాతిలో నొప్పి రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు మణుగూరు ఏరియా సింగరేణి వైద్యశాలకు తీసుకెళ్లిన్నారు. అక్కడ నుంచి డాక్టర్లు కొత్తగూడెం సింగరేణి వైద్యశాలకు తరలించారన్నారు. అక్కడ డాక్టర్లు సరిగా పట్టించుకోలేదని శుక్రవారం గుండెపోటుతో నాగేశ్వరరావు మరణించాడాని అన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల సింగరేణి వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అందువల్లనే నిండు ప్రాణం పోయిందని అన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే అస్పత్రి సూపరిండెంట్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఆదర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అవాస్తవం ...!

## -మగ శిశువు విక్రయం జరగలేదు

## -తేల్చి చెప్పిన ఐఎంఏ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

గత 48 గంటలుగా భద్రాచలంలోని వివిధ ప్రచారమాధ్యమాలు, పత్రికల ద్వారా ప్రచారం అవుతున్న మగ శిశువు విక్రయములో హాస్పటల్ పాత్ర మీద సదరు ప్రైవేటు ఆసుపత్రిని ఐఎంఏ బృందం సందర్శించి విచారణ చేసింది. ప్రైవేటు ఆసుపత్రిలో శిశువు విక్రయం, డెత్ సర్టిఫికెట్ జారీ చేయడం అనే విషయాలు అవాస్తవం అని తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ .. 2023 ఆగస్టు 12వ తేదీన ప్రైవేటు ఆసుపత్రిలో మహిళ సాధారణ ప్రసవంతో ఆడశిశువుకి జన్మను ఇవ్వడం జరిగిందని, ఆగస్టు 14వ తేదీన తల్లిబిడ్డను పూర్తి స్థాయి ఆరోగ్య స్థితిలో డిశ్చార్జ్ చేయడం జరిగిందని వెల్లడించారు. భద్రాచలం ఐఎంఏ కార్యవర్గం వాటికి సంబంధించిన జనన పత్రాన్ని, గ్రామపంచాయతీకి పంపించు ధృవీకరణ పత్రాన్ని, రిజిస్టర్‌ని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. కావున ప్రచార మాధ్యమాలలో వస్తున్న మగశిశువు విక్రయించడం, డెత్ సర్టిఫికెట్ జారీ చేయడం అనే అనే వార్తలు పూర్తిగా అవాస్తవాలు, దుష్ప్రచారాలని, దీనిని ఐఎంఏ తీవ్రంగా ఖండిస్తుందని మండిపడ్డారు. ఇలాంటి నిరాధార విషయాలను ప్రచారం చేసి వైద్యుల మీద ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకూడదని ఐఎంఏ విజ్ఞప్తి చేస్తుందని, ఎవరైనా వార్తను ప్రచురించే ముందు నిజనిర్ధారణ చేసుకొని సంబంధిత డాక్టర్ విరమణ తీసుకొని, ప్రచురించాలని మీడియా మీద ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భద్రాచలం ప్రెసిడెంట్ డా. ఏ. మోహన్‌రావు, డా. ఎం. రామకృష్ణ, ట్రెజరర్ డా. ఎల్. సురేష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ డా. వీ. జయభారతి, డా. కే. రవికుమార్, డా. ఏ. రమేష్‌చంద్ర, డా. సీహెచ్. స్పందన పాల్గొన్నారు.

# ఖమ్మంను సుందర వనంగా తీర్చిదిద్దడానికి కృషిచేయాలి

**-మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాడానికి కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం పార్క్ సూపర్వైజర్లు, డివైడర్ మెయింటెనెన్స్ సూపర్వైజర్లతో మున్సిపల్ కమిషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ ఏం పని చేస్తారు, సూపర్వైజర్ కింద ఎంతమంది వర్కర్స్ ఉన్నారు అనేది అడిగి తెలుసుకున్నారు. అంతే పార్కులు మార్నింగ్ ఏ టైంకి తెరుస్తున్నారు, మళ్లీ ఏ టైంకి మూసివేస్తున్నారు, సాయంత్రం వేళ ఏ టైంకి తెరుస్తున్నారు, రాత్రి ఏ టైంకి పార్కులు మూసివేస్తున్నారనేది అడిగి తెలుసుకున్నారు. అంతే ఒక్కొక్క పార్కులో ఎంతమంది వర్కర్స్ పనిచేస్తున్నారు, ఎన్ని షిఫ్ట్‌లుగా వర్క్ చేస్తున్నారు అనేది అడిగారు. ప్రతి సూపర్వైజర్ ప్రతి పార్కని రోజు చెక్ చేయాలని అన్నారు. ఇప్పటినుంచి ప్రతి పార్క్‌ని మార్నింగ్ 5 గంటలకి ఓపెన్ చేయించాలని అన్నారు. 9:30 గంటలకు



మూసివేయాలన్నారు. సాయంత్రం 4:30 గంటలకి పార్కుని ఓపెన్ చేయాలన్నారు. మరల రాత్రి 9 గంటల వరకు ఓపెన్ చేసి ఉంచాలని పార్క్ సూపర్వైజర్లను ఆదేశించారు. ప్రతి సూపర్వైజర్ పార్క్‌ని శుభ్రంగా ఉంచేలా చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలని అన్నారు. పిచ్చి మొక్కలు ఎక్కడ కనిపించోద్దని అన్నారు. టాయిలెట్స్ ఉన్న పార్కుల్లో వాటిని ప్రతిరోజు శుభ్రపరచాలని అన్నారు. వాటిలో ఏమైనా రిపేర్లు ఉంటే కమిషనర్ దృష్టికి తీసుకురాఇవాలని చెప్పారు. అంతే ఈ పార్కులన్నింటిని ప్రతిరోజు భద్రయ్య, లోకేష్ తనిఖీ చేయవలసిందిగా ఆదేశించారు. కమిషనర్ కూడా పార్కులన్నిటిని రాండంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉన్న వారిపైన కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి పార్కులు ఏం ప్రాబ్లమ్స్ ఉన్నాయనేది సూపర్వైజర్లు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అందరూ బయోమెట్రిక్ మిషన్ ద్వారా అటెండెన్స్ కంపల్సరీగా తీసుకోవాలని అన్నారు. ఒక్కో సూపర్వైజర్‌కి ఎన్ని పార్కులు ఉన్నాయి, ఎన్ని ప్రకృతి వనాలు ఉన్నాయి అనేది అడిగి తెలుసుకున్నారు. డివైడర్ మెయింటెనెన్స్ సూపర్వైజర్స్‌తో మాట్లాడుతూ.. ప్రతి డివైడర్‌ని చెక్ చేయాలని, అంతే ఎక్కడెక్కడ డివైడర్లు మొక్కలు చనిపోయాయో చూసుకొని వాటిని మళ్లీ కొత్త మొక్కలు వేయాలని అన్నారు. డివైడర్లకి నీరు ఏ టైంలో పెడుతున్నారు, ఎంతమంది వర్కర్స్ ఉన్నారు అనేది అడిగి తెలుసుకున్నారు. ఏరోజు ఎక్కడ పని చేస్తున్నారనేది ఒక పుస్తకం పెట్టుకొని రోజువారీగా అన్ని డివైడర్ కవర్ అయ్యేలా చూసుకోవాలని సూపర్వైజర్‌ని ఆదేశించారు.

# సానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్, ఫాగింగ్ వర్కర్స్‌తో కమీషనర్ సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కమిషనర్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్, ఫాగింగ్ వర్కర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి ఏ జవాన్ ఎక్కడ పని చేస్తున్నారు, ఏ సానిటరీ ఇన్‌స్పెక్టర్ కింద పని చేస్తున్నారు, ఆ జవాన్ కింద ఎంతమంది వర్కర్స్ ఉన్నారు, ఫాగింగ్ వర్కర్ ఎవరు అనేది ఇండివిజువల్‌గా అందరినీ అడిగి తెలుసుకున్నారు. ప్రతి డివిజన్‌లో ప్రతిరోజు ఫాగింగ్ నిర్వహిస్తున్నారా, లేదా అని అడిగారు. ఫాగింగ్ నిర్వహించేటప్పుడు ఏరోజు ఎక్కడ నిర్వహిస్తున్నారు అనేది ఒక బుక్ మైంటెన్ చేస్తున్నారా, లేదా అనేది చెక్ చేశారు. 10 లీటర్ల వాటర్‌కి ఎంత కీమాపాస్ కలుపుతున్నారనేది ఫాగింగ్ వర్కర్‌ని కన్నుకున్నారు. ప్రతి ఫాగింగ్ వర్కర్ ఎక్కడ వర్క్ చేస్తున్నారనేది ఒక బుక్ మైంటైన్ చేయాలని, డివిజన్ మొత్తం కవర్ అయ్యేలా చూసుకోవాలని చెప్పారు. ఫాగింగ్ చేసేటప్పుడు సంబంధిత జవాన్, ఎస్ఐ వారిని ఎక్కడ పని చేయాలో చెప్పాలని అన్నారు. ప్రతి జవాన్ 15 రోజుల షెడ్యూల్ పెట్టుకొని కాలువలు తీపియాలని అన్నారు. ఈరోజు కాల్వ తీస్తే మళ్లీ ఆ కాలువ 15 రోజుల్లో తీసేలా షెడ్యూల్ చేసుకోవాలని, డివిజన్ మొత్తం కవర్ అయ్యేలా చూసుకోవాలని





అన్నారు. డివిజన్‌లో ఎన్ని కాలువలు ఉన్నాయి అనేది జవాన్ లందరూ లిస్ట్‌ని కమీషనర్‌కి అందజేయాలన్నారు. ఆ డివిజన్‌లో కాలువలు అన్నిటిని 15 రోజుల్లో శుభ్రపరిచేలా చూడాలని, సంబంధిత సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కి చెప్పారు. కాలువ తీసిన ప్రతిచోట ఆ ఇంటి యాజమానితో గాని, ఇంట్లో వాళ్లతో కానీ సంతకాలు వారిలాగా బుక్‌లో పెట్టించాలని అన్నారు. ఎక్కడెక్కడ నీరు ఆగి ఉంటుందో ఆ ప్లేస్‌ని గుర్తించి ప్రతి జవాన్ కమీషనర్‌కి లిస్ట్ ఇవ్వవలసిందిగా జవాన్‌లకి చెప్పారు. ప్రతి జవాన్ ఉదయం 5 గంటలకే డివిజన్‌లోకి రావాలని, 5 నుండి 5:30 వరకు వారి కింద ఉన్నటువంటి సానిటరీ వర్కర్స్‌ని 5:30లోపు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకొని ఏ వర్కర్ ఎక్కడ పని చేయాలనేది 5:30లోపు వారిని నిర్దేశించిన పది దగ్గరికి పంపించాలని అన్నారు. లేనిచో జవాన్‌పై చర్యలు తీసుకోబడతాయని అన్నారు. కమీషనరే ఉదయం టైంలో పర్యవేక్షిస్తా అని అన్నారు. ప్రతి డివిజన్‌లో ట్రాక్టర్ రోజుకి రెండు ట్రిప్పులు నిండుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, జవాన్లని ఎస్ఐని ఆదేశించారు. రెండు కంటే ఎక్కువ ట్రిప్పులు ఉన్నా కూడా వేయాలని చెప్పారు. ఎవరైనా డ్రైవర్ ట్రాక్టర్ నిండకుండా డంపింగ్ యార్డ్‌కి వెళ్ళినచో వారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి డ్రైవర్ ఈరోజు ఎటు వెళ్లాలని ఒక షెడ్యూల్ మెయింటైన్ చేయాలని అన్నారు. జవాన్లు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని, ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ఖమ్మం మొత్తంలో ఎక్కడ గార్బేజ్ పాయింట్స్ లేకుండా ఉంచాలని, ప్రతి డ్రైన్ క్లీన్ చేయాలని అన్నారు.

# సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు

కురవి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదేళ్ల సర్పంచ్‌ల పదవికాలం ముగిసినందున శుక్రవారం



కురవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిసీఈవో రమాదేవి హాజరై మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారంలో ఉన్నా లేకపోయినా సేవా బావం కలిగి ఉండాలన్నారు. అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. అనంతరం ఆయా గ్రామల సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. యంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, యంపిడివో సరస్వతి, మాజీ ఎంపిపి బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, గుండ్రాతిమడుగు సొసైటి చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు పలికి పంచాయతీ అధికారులు



ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త2:

ఐదేళ్ళపాట పంచాయతీ సర్పంచులుగా కొనసాగి ప్రజాసేవ చేసి సర్పంచులకు శుక్రవారం పంచాయతీ సిబ్బంది అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగ మండల సమావేశ మందిరం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమాదేవితో పాటు, సర్పంచులు పాల్గొనిఇప్పటి వరకు వారు పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులను నెమరు వేసుకున్నారు. పంచాయతతీ అభివృద్ధికి సహకరించిన అధికారులకు ఈ సందర్భంగధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచులందరికి శాలువాలు, పూలమాలు, మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ చిరంజీవి తదతరులు పాల్గొన్నారు.




# ఉపముఖ్యమంత్రిని కలిసిన ఇఫ్టూ నాయకులు

ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త2:



బొగ్గులారీ లోడింగ్, ఆఫ్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులగా గుర్తించా లని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచా లని, వారిక చట్టబద్ధమైన హక్కులను కలిపించాలని కోరుతు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మాజీఎ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకుబ్‌షావలిలు కలిసి వినత పత్రాన్ని అందజేశారు. గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగాదాదాపు 30వేల మంది కార్మికులు పనిచేస్తున్నట్లు వారి సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన హక్కులను కలిపించాలని కోరారు. ఈ మేరకు అయన సానుకులంగ స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట రాంబాబు, రాజబాబు, శ్రీను, సైదులు, బాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం : నాయ్యమూర్తి కీర్తి చంద్రికారెడ్డి



ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త2:

నూతన చట్టాలపైన ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఇల్లందు ప్రిన్సిపల్ సిలిల్ కోర్టు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి అన్నారు. శుక్రవారంకోర్టు ప్రాంగణంలో తెలంగాణ బార్ ఆసోసియోషన్ సభ్యుడు దూస జనార్ధన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నూతన క్రిమినల్ చట్టాల కాంపెండియం బుక్స్‌నుఅమె అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియోషన్ సభ్యులు సత్య ప్రకాస్, సత్యనారయణ, కీర్తి కార్తిక్, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవాలని ధర్నా



ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త2:

సింగరేణి పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయడు విద్యార్థినిల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఖండించి అతని చర్యలు తీసుకోకుండా అయననువెనుకేసుకోని వస్తున్న ప్రధానోపాధ్యాడు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పాఠశాలఎదుట ధర్నా నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే అ ఉపాధ్యాయుడిని, అయనకు సహకరిస్తున్న వ్యక్తులతోపాటు, అ ఉపాధ్యాడికి అండగా నిలుస్తున్న యునియన్ బాధ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, గణష్, అభిమన్యూ, పాల్గొన్నారు.

# సీఐను సన్మానించిన నాగేశ్వరరావు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త ::



నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖానాపురం సీఐ భానుప్రకాష్‌ను మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు శుక్రవారం శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట 14,15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొదిల భూపతిరావు, మెరిగల తిరుపతిరావు, లింగయ్య, రెడ్డిబోయిన కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## తాళ్లగూడెంలో ఆత్మీయ వీడ్కోలు



**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంను శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. సర్పంచ్ లకావత్ సునీత, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్సయ్య, చలమర్తి రామస్వామి, కో ఆప్షన్ సభ్యుడు ఏపూరి పెద్ద మల్లికార్జున్, మల్టీపర్పస్ వర్కర్ పెరుగు వెంకటేష్, పుచ్చకాయల ప్రభాకర్‌లను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, పల్లె దవాఖాన వైద్యురాలు జర్పుల తనుషా, ప్రధానోపాధ్యాయుడు జి.విద్యాసాగర్, ఉపాధ్యాయులు లీలా వినోద్, మోహన్‌రావు, విజయలక్ష్మి, పంచాయితీ సెక్రటరీ భూక్యా వెంకటేష్‌లు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు పుచ్చకాయల రామస్వామి, బొల్లు రాఘవయ్య, బొల్లు జనార్దన్, వెనకపాటి హన్మంతు, నల్లమోతు శ్రీను, నల్లమోతు నగేష్, పుచ్చకాయల శేషయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, పుచ్చకాయల కోటయ్య, తుపాకుల రమేష్, తెల్లబోయిన సురేష్, కంపసాటి కోటేష్, వేముల కోటేశ్వరరావు, సింగం వెంకన్న, పుచ్చకాయల శ్రీను, మిషన్ భగీరథ లైన్‌మెన్ గోకినేపల్లి నాగరాజు, గోకర ఉపేంద్ర, నల్లమోతు బసవయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వారిని సన్మానించి సేవలను కొనియాడారు. పదవీ విరమణను పురస్కరించుకొని పాలకవర్గాన్ని సన్మానించి వారి సేవలను కొనియాడటం జరిగింది.

## కామేపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా తారాదేవి

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



కామేపల్లి గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌గా మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి శుక్రవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తారాదేవికి పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పదవి విరమణ చేసిన సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయితీ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయితీ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తారాదేవి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందన్నారు. కాగా తారాదేవి రామకృష్ణాపురం, ఊట్కూరు, జోగ్గూడెం పంచాయితీలకు కూడా స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు.

## మన్ననలను పొందిన ప్రజా ప్రతినిధులు అభినందనీయులు

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
చేసే సేవలను బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేసిన ఉత్తమ నాయకుడి పక్కనే ప్రజలు నిలబడతారని అన్నారు. శుక్రవారం కామేపల్లిలో నిర్వహించిన పంచాయితీ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదవిలో ఉన్నంత కాలం ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తే ప్రజలే మళ్ళీ తిరిగి గెలిపిస్తారన్నారు. కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయన్నారు. పంచాయితీ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన సర్పంచ్ అజ్మీర అర్జున్, అజ్మీరరాందాసునాయక్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్‌లను, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌లను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ఎన్.చందన, ఏపీవో ఏ.శ్రీరాణి, ఏవో బి.తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు అజ్మీర రాందాస్, అర్జున, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీర హరి, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, వార్డు సభ్యులు శనగల వాని, కె.వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు అంతోటి అచ్చయ్య, ఎస్.ఇందిరా, కె.రాములు, మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం, సీనియర్ జర్నలిస్ట్



కోటగిరి రాము, అజ్మీర రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్‌వాడి టీచర్లు, వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇజిఎస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొని పంచాయితీ పాలకవర్గంను అభినందించడం జరిగింది.

## ఆంధ్రా నాయకులను కలిసిన టిడిపి నాయకులు



**దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, తణుకు మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ, చింతలపూడి ఎమ్మెల్యే క్యాండెట్ బొమ్మాజి అనిల్ కుమార్‌లను తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం కలవడం జరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కాట్రం స్వామిదొర ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, ఎండి వలీపాషాలతో పాటు నాయకులు పల్లెల గాంధీ, సుబ్బారావు, ఉడతనేని మధుసూధన్‌రావు తదితరులు కలిసి పలు అంశాలపై మాట్లాడారు.

## ఇజిఎస్ ఉద్యోగులకు పే స్కేల్!



**దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
ఎన్నో ఏళ్ళుగా ఆశగాఎదురు చూస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఉద్యోగుల కళ నెరవేరింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇజిఎస్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు సంబంధించి శుభవార్త తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇజిఎస్ ఉద్యోగులు కేక్ కట్ చేసి మిఠాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పంచాయతీరాజ్ మంత్రి అనసూయ సీతక్కకు ఇజిఎస్ ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ జిల్లా జెఎసి చైర్మన్ జిడిఆర్ పట్నాయిక్, కోశాధికారి కె సత్యనారాయణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాఘవరావు, జిల్లా సాంకేతిక సహాయకుల కోశాధికారి స్వామి, జెఇ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమిం
చిన్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. కొమ్మినేపల్ల, కొత్తలింగాల, పొన్నెకల్లు పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి వ్యవహరించనున్నారు. అదే విధంగా తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ గోవింద్రాల, గరిడేపల్లి, రుక్కితండా, ఏఓ బి.తారాదేవి కామేపల్లి ఊట్కూర్, ఆర్కేపురం, జోగ్గూడెం, ఐబీ ఎఇఇ డి.వినోద్ బర్లగూడెం, కెప్టెన్ బంజర, నెమలిపురి, ఆర్ అండ్ బి ఏఈఈ వరప్రసాద్ మద్దులపల్లి, లాల్యతండా, జగన్నాథ్‌తండా, బాసిత్‌నగర్, ఐబీ డీఈ బి.శంకర్ తాళ్ళగూడెం, టేకులతండా, పింజరమడుగు, ఐబీ ఏఇఇ డి.రమేష్ పాతలింగాల, జాస్తిపల్లి, సాతానిగూడెం గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. వారికి కేటాయించిన పంచాయితీల్లో వారు బాధ్యతలను కూడా స్వీకరించిన్నట్లు ఆయన వెల్లడించారు.




## కళ్ళకు గంతలతో వ్యవసాయ విద్యార్థుల ధర్నా




**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం కళ్ళకు గంతలు కట్టుకొని కళాశాల ముందు రాష్ట్రీయ రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అగ్రికల్చర్ జెఎసి తరపున రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో స్థానిక విద్యార్థులు కూడా తరగతులు బహిష్కరించి నిరసన కార్యక్రమం జరిపారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్శిటీకి చెందిన భూములను నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయించేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55ను రద్దు చేయాలని, విశ్వవిద్యాలయం భూములు తీసుకోవద్దని డిమాండ్‌చేశారు. అత్యంత అమూల్యమైన ఆ వృక్ష సంపద జీవ వైవిద్యానికి సంబంధించి ఎన్నో పరిశోధనలకు ఉపయోగ పడుతుందని అన్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి జీవో రద్దు చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

## రాష్ట్ర హెల్త్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిలాని



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో ల్యాబ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంఎకె జిలానీ తెలంగాణ మెడికల్, హెల్త్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యుతల ఆధ్వర్యంలో జిలానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను అందజేశారు.

## తిరుమల దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**
శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆంధ్రాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని మరియు కాణిపాకం శ్రీ వరస్థిద్ధి వినాయక స్వామివార్లను కుటుంబ సమేతంగా జారె ఆదినారాయణ సందర్శించి స్వామివార్లకు పూజలు చేశారు.

## తహాశీల్దార్ సుధాకర్‌కు ఘన సన్మానం

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం రుక్కితండా గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌గా తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయితీ కార్యదర్శి ఎల్.రాజేష్, సిబ్బంది మేకల మల్లికార్జున్ తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తహాశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ.... ప్రజలు కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రానున్న వేసవి కాలంలో ఇంటింటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందన్నారు.

# ప:ంచాయితీ అభివృద్దే ధ్యేయంగా పనిచేశా: స్రవంతి

## వీడ్కోలు పదవికే కానీ ప్రజాసేవకు కాదు... ఎంపీడీవో

<u>కారేపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :</u>
గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివని వీడ్కోలు పదవికే కానీ ప్రజాసేవకు కాదని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆదేర్ల స్రవంతిని కారేపల్లి సీఐ, ఎంపీడీవో, పలువురు నాయకులు, జీపీ వర్కర్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... తమ పదవీకాలం పూర్తి అయినను గ్రామ పంచాయితీల అభివృద్ధిలో సహకారం అందించవచ్చని అన్నారు. నిస్వార్థంతో గ్రామాల అభివృద్ధికి సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయింగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. పంచాయితీలో పూర్తి కావాల్సిన పనులు



ఉన్నాయని, వాటిని అందరి సహకారంతో చేస్తామన్నారు. వైకుంఠదామం పెండింగ్ పనులతో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ.... 5ఏళ్ళ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ... నిస్వార్ధంగా పనిచేస్తూ గ్రామ పంచాయితీని అభివృద్ధి పరచానని, ఇంకా కొంత అక్కడక్కడ చిన్న చిన్న పనులు మిగలగా ఈ లోపు పదవి కాలం పూర్తి అవడం మిగిలిన పనులను పూర్తి చేయకపోవడం అసంతృప్తిగా ఉందన్నారు. రాజకీయాలు, గ్రామ పంచాయితీలు రెండింటిని ఒకే రీతిలో చూడకూడదని గ్రామాల అభివృద్ధి సమిష్టి కృషి ఉంటేనే జరుగుతుందని,



వాటిని రాజకీయ కోణంలో చూస్తే అభివృద్ధి కుంటుపడుతందన్నారు. ఈ 5ఏళ్ళ కాలంలో ఎవరి మనసునైనా నొప్పించి ఉంటే మన్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సెక్రటరీ ఏకలక్ష్మి, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సురేందర్, మనియార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, మల్లెల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్‌నాయక్, బొల్ల రామస్వామి, ఏఎన్ఎం శ్యామల, సూపర్‌వైజర్ సూర్యం, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



<u>కారేపల్లి,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :</u>
ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించడంతో పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని టీఎస్‌యుటీఎఫ్ ఖమ్మం జిల్లా అద్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటీఎప్ జిల్లా 10వ మహాసభలు కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.... గత 3సంవత్సరాల నుంచి ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీలు ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడిగా కేవీ కృష్ణారావు, ప్రదాన కార్యదర్శిగా బి మంగీలాల్, ఉపాద్యాయులు ఆర్ నాగలక్ష్మి, బి సూర్య, కోశాధికారి ఎం నాగేశ్వరరావు, కార్యదర్శులు కే గంగాధర్, కె నాగలక్ష్మి, ఎన్ రామకృష్ణ, పి రామారావు, విఎల్ సావిత్రి, హెచ్ బాస్కరరావు, మండల ఆడిటర్ బి రాంబాబు, అడహక్ కన్వీనర్ డి ఈర్యా, మహిళా కన్వీనర్ బి సునీత, క్రీడా కన్వీనర్ ఎ న ం ని మ్ర త ల న ం ఎ న్ను కు న్నా రు. నూతన కమిటీ సంఘం బలోపేతానికి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి పనిచేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కమిటీ నూతన విస్తృతస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో అభివృద్ధి పనులు పూర్తి చేసా: ఎట్ట రజనీ

## రూ. 25లక్షలతో సీసీ రోడ్లుతో పాటు సీసీ నిర్మాణాలు చేపట్టాం... పెండింగ్ బకాయిలు రూ. 8లక్షలు ప్రభుత్వం చెల్లించాలి...

<u>కారేపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :</u>
పంచాయితీ పాలకవర్గం అధికారులు సమిష్టి కృషితో గ్రామ పంచాయితీలో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు గుట్ట కింద గుంపు గ్రామ మాజీ సర్పంచ్ ఎట్ట రజనీ రామారావులు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామంలో సర్పంచ్ మాట్లాడుతూ..... స్థానిక ప్రజలు వార్డు సభ్యులు అన్ని రాజకీయ పార్టీల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయితీలో ప్రదానంగా 50మందికి పైగా గిరిజన కుటుంబాలకు పక్కా ఇల్లు మంజూరు కావాల్సి ఉందని ఈ విషయంలో తాను ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. 5సంవత్సరాల పాలనలో రూ. 25లక్షలతో సీసీ రోడ్లతో పాటు ఇతర పనులు పూర్తి అయ్యాయన్నారు. సర్పంచ్ పదవీకాలంలో అన్ని రాజకీయ పార్టీల వార్డు సభ్యులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయం పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు వివిద అభివృద్ధి పనుల కోసం అధికారుల ఆదేశానుసారం చేసిన పనులకు సంబంధించి రూ. 8లక్షలు పెండింగ్ బిల్లు తనకు రావాల్సి ఉందని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము గుగులోతు సురేష్ చేయకుండా నిధుల సమీకరణ చేసి పనులను పూర్తి చేశారన్నారు. తాను తన పాలనలో అర్హులైన పలువురుకు ఫించన్లు మంజూరు అయ్యేలా చూశానన్నారు. పంచాయితీ పనుల విషయాల్లో కార్యదర్శి అందించిన సహకారం మరువలేనిదన్నారు. ప్రజా క్షేత్రంలోనే ఉంటానని అభివృద్ధి పనులకు తాను ఎప్పుడూ సహకరిస్తానని గ్రామస్తులు తనకు అందించిన సహకారం మరువలేనదన్నారు.

# అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ఫలితమే రిజర్వేషన్ అమలు: జవ్వాజి

<u>వైరా, ఫిబ్రవరి02,ప్రభాతవార్త:</u>
వైరా మండలం తాటిపూడి గ్రామంలో గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో మాజీ పంచాయతీ పాలకవరనగ సభ్యులను కొంతమందిని ప్రత్యేక అధికారి పవన్‌ను హెల్త్ సిబ్బందిని సన్మానించారు. యువజన కాంగ్రేస్ నాయకులు జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన అతి పెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, ఆ రాజ్యాంగం ప్రతిఫలమే నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటున్నామని తెలిపారు. పలువురు మాజీ వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి పవన్, కొష్టాల మాజీ సర్పంచ్ జయరాజు, తాతా నిర్మల, పలువురు వార్డు సభ్యులు, జావా వెంకటేశ్వర్లు, జవ్వాజి కృష్ణయ్య, పెద్ద వెంకులు, పాపగంటి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి బాబురావు, ఏపూరి



శ్రీనివాసరావు, నారపోగు సైదులు, పిడియాల వినోద్, చంద్రయ్య, పిడియాల కృష్ణ, చిత్తూరు కృష్ణ, బండి సత్యం, నాగయ్య, రాంబాబు,నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉపాధి హామీ ఆవిర్బావ దినోత్సవం



<u>కారేపల్లి,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :</u>
నిరుపేద కుటుంబాలలో ఉపాధి హామీ పథకం అమలుతో తమ జీవన విధానంలో మార్పు వచ్చిందని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పతకం ప్రారంభించి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాది హామీ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా ఎంతో మంది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. దీంతో వారి ఆర్దిక పరిస్దితి మెరుగుపడిందన్నారు. ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లో పనులు పూర్తి అవ్వడంతో పాటు మరోవైపు ఉపాధి హామీ కూలీలకు పథకంతో ఎంతో ప్రయోజనం చేయకూడదన్నారు. గ్రామాలో శ్రమ దోపిడిని అరికట్టి అవకాశం ఈ పథకంతో లభించింది. ఎంతో మంది మేధావులు మీతో మదనంతో ఈ చట్టం రూపు దాల్చి లక్షలాధిమందికి ఉపయోగపడుతుందన్నారు. 2006లో ప్రారంభమైన ఈ పథకం ఎంతోమంది రైతులకు రోజువారి కూలీలకు ఉపాది కల్పించిందన్నారు. ప్రస్తుత పరిస్దితులకు అనుగుణంగా అనేక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసి పట్టుకొని , ఉపాధి కూలీలకు పారదర్శకమైన పని విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. మరీంత పకడ్బందీగా పాదర్శకంగా ఉపాధి హామీ పనులను నిర్వహించేందుకు ప్రభ/త్వంచర్యలు చేపట్టిందన్నారు. రైతులందరూ మరీంత ఎక్కువగా సద్వినియగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అజయ్, ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జక్కుల బక్కయ్య మరణం పార్టీకి తీరని లోటు: పోటుప్రసాద్

<u>కొణిజర్ల, ఫిబ్రవరి02,ప్రభాతవార్త:</u>



మండల పరిధిలో పెద్దమునగాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జక్కుల బక్కయ్య అనారోగ్యంతో శుక్రవారం తె ల్ల వా ర ం జా వ ు న మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్ర బాబు పెద్దమునగాల గ్రామం చేరుకొని కామ్రేడ్ బక్కయ్య భౌతికఖాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కుల బక్కయ్య నిబద్దత , క్రమశిక్షణ కలిగిన పార్టీ సభ్యుడిగా రజక సంఘ నాయకుడిగా ఐకమత్యంతో పార్టీ నిర్ణయాలను కట్టుబడి పార్టీలో హుషారుగా పనిచేసేవారని అలాంటి నాయకుడిని కోల్పోవడం విషాదకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు, మండల కార్యదర్శి వేములకొండ రమేష్, గ్రామ పార్టీ కార్యదర్శి అచ్చన శ్రీను, మండల పార్టీ నాయకులు తలారి పాపయ్య, మణిగ కోటేశ్వరరావు, పిట్టల రాంబాబు, పాపగంటి సుదర్శన్, తుప్పతి కోటయ్య, చింతల మల్లయ్య, గ్రామ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



*కల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని రైతు వేదికలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు 20, షాదీముబారక్ చెక్కులు 13 మొత్తం 33 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, తహశీల్దార్ సాంబశివుడు, ఎంపిటిసి, ఎస్సైతో పాటు కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

*గార్ల, ఫిబ్రవరి2 (ప్రభాతవార్త):*

గ్రామపంచాయితీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని ఆయా పంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామక జాబితాను జిల్లా ఉన్నతాధికారులు విడుదల చేసినట్లు ఎంపిడిఓ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 20గ్రామ పంచాయితీలలో గాను గార్ల, సత్యనారాయణపురం గ్రామపంచాయితీలకు ఎంపిడిఓ జి.రవీందర్, బాలాజీతండా, శేరిపురం గ్రామపంచాయితీలకు ఏఈ పి.వసుంధర, ముల్కనూరు, చిన్నకిష్టాపురం గ్రామపంచాయితీలకు ఎంపిఓ రజిని, పినిరెడ్డిగూడెం, గోపాలపురం గ్రామపంచాయితీలకు ఏఈఈ వి.వేణుగోపాల్‌రెడ్డి, పోచారం కొట్యానాయక్‌తండా గ్రామ పంచాయితీలకు ఏఈ కిషోర్‌కుమార్, చిన్నబంజరాతండా, పుల్లూరు గ్రామ పంచాయితీలకు తహశీల్దార్ స్వాతిబిందు, బిఆర్ఎస్ తండా, బుద్దారం గ్రామ పంచాయితీలకు ఏఈ అనిల్, మర్రిగూడెం, రాజుతండా గ్రామ పంచాయియతీలకు ఏఓ కావటి రామారావు, మద్దివంచ పంచాయితీకి ఎన్.సీతారామయ్య, పెద్దకిష్టాపురం, రాంపురం గ్రామపంచాయితీలకి డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, సీతంపేట గ్రామపంచాయితీకి కె.వంశీకృష్ణ.లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

## మహాబొడ్రాయికి జలాభిషేకం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి2,(ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బొడ్రాయి గ్రామ దేవతకు శుక్రవారం డిహెచ్‌పి ఆధ్వర్యంలో సామూహిక జలాభిషేకం, పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పి కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు మాట్లాడుతూ నేటి నుండి ఛలో తీర్థయాత్ర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 5న జరుగనున్న మహాబొడ్రాయి వర్ధికోత్సవం నాటికి తీర్థయాత్ర బృందం మహబూబాబాద్‌కు తిరిగి చేరుకుంటుందన్నారు. తీర్థయాత్రలో ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం ద్వారా అట్టడుగు వర్గాల్లో శాంతియుత వాతావరణం పెంపొంది శాంతియు సమాజం ఏర్పడుతుందన్న సంకల్పంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి సుగుణ, ఉపాధ్యక్షురాలు సాయిలమ్మ, భారతమ్మ, రాజమ్మ, ఉపేంద్రమ్మ, సుదర్శన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు

*పెనుబల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



మండలంలో ఎవరైనా ఎటువంటి అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వియం. బంజర్ ఎస్సై కె. వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించినా, అలాగే అసాంఘీక కార్యక్రమాలైన పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, అలాగే గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపినా కూడా వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. అలాగే మండలంలో యువకులు బైక్ రైడింగ్‌లకు పాల్పడినా, ర్యాష్ డ్రైవింగ్ చేసినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపినా కూడా నిఘా ఏర్పాటు చేస్తున్నామని, అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను పునరుద్ధరిస్తామని, అలాగే వియం. బంజర్ రింగ్ సెంటర్లో నాలుగు రహదారులను ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు ఏర్పాటు చేస్తామని ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరికైనా సమస్యలు వచ్చిన యెడల నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవద్దని ఎస్సై తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## సత్తుపల్లి రూరల్ సీఐగా వెంకటేశం

*పెనుబల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



సత్తుపల్లి రూరల్ సీఐగా వెంకటేశం శుక్రవారం స్థానిక వియం. బంజర్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ హనూక్ వరంగల్ రేంజ్ ఆఫీస్‌కు బదిలీ కాగా, నూతన సిఐగా వెంకటేశం బాధ్యతలు చేపట్టారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి



*పెనుబల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు (26), షాదీముబారక్ చెక్కులు (3) మొత్తం 29 చెక్కులను శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎంఆర్వో, ఎంపిటిసి, ఎస్సైతో పాటు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సత్తుపల్లి వార్త

## పంచాయతీలలో ప్రత్యేక పాలన ప్రారంభం



*కల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీల్లో 15 మంది ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టి గ్రామాలలో పరిపాలన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీకి సంబంధించిన ఇంటి పన్ను, పారిశుద్యం, లావాదేవీలు, నిర్వహణ రికార్డు, పలు రకాల రికార్డులను నూతన రికార్డులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రముఖులు ప్రత్యేక అధికారులకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. చిన్నకోరుకొండిలో డివిజనల్ పంచాయితీ అధికారి, కొర్లగూడెంలో ఆర్డీఓ ఆఫీస్ డిటి వెంకటేశ్వరరావు, కల్లూరు మేజర్ పంచాయితీలో ఎంపిడిఓ రవికుమార్, చెన్నూరులో తహశీల్దార్ పులి సాంబశివుడు, లింగాలలో డిప్యూటి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, పెద్దకోరుకొండిలో ఆర్అండ్‌బి జేఈ రవిచంద్ర తదితరులు, మండల స్థాయి గెజిటెడ్‌లు అధికారి మూడు గ్రామాలకు బాధ్యతలు నిర్వహించేందుకు ఆశీనులయ్యారు. పంచాయితీ సిబ్బంది, ప్రముఖులతో సమీక్షలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి పరామర్శలు

*కల్లూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో తోట సుబ్బారావు





కుమారుడు తోట నరసింహకు ఇటీవల ప్రమాదంలో గాయాలు కాగా ఆయన్ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఇందూరి శ్రీనివాస్‌కు ఇటీవల ప్రమాదంలో గాయాలు కాగా వారిని పరామర్శించారు. అలాగే గోపాలపేట గ్రామంలో పెరిక నాగమ్మ మృతిచెందగా ఎమ్మెల్యే రాగమయి వారి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చంద్రం, భాగం ప్రభాకర్, ఉస్మాన్, తురాబలి, సుబ్బారావు, నరసింహారావు, బొప్పన శ్రీనాథ్, తండు రాములు, శ్రీను, పి. శ్రీను, ఆళ్ళ నరసింహారావు, భద్ర, నగేష్, పి. నగేష్, కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, దారా రంగ (కాంగ్రెస్ రంగ) తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా తల్లాడ పంచాయతీ అభివృద్ధికి కృషిచేశా: పొట్టేటి సంధ్యారాణి

*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

ఐదు సంవత్సరాల పాటు తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా పనిచేసి, తల్లాడ అభివృద్ధికి కృషిచేశానని సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అన్నారు. ఐదు సంవత్సరాలు పనిచేసి, పదవీకి వీడ్కోలు పలుకుతున్న నేపథ్యంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రాగా గ్రామస్తులు కూడా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ఐదేళ్లలో పక్కా పనులకే ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, తల్లాడ పంచాయితీకి రెండు ట్రాక్టర్లు, ట్రక్కులు కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయితీ భవనానికి సమీపంలోనే రూ. 8.18 లక్షలతో ట్రాక్టర్ స్టాండింగ్ షెడ్డును నిర్మించడం జరిగిందని, అలాగే పట్టణాల్లో ఉండే స్వీపింగ్ మెషిన్‌ను రూ. 3.60 లక్షలు వెచ్చించి, కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అలాగే వైకుంఠధామంకు రూ. 4 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 45 లక్షలు వెచ్చించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పైప్ లైన్ నిర్మాణానికి రూ. 3 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, త్రాగునీటి పథకాలకు సంబంధించి మోటార్లకు రూ. 2 లక్షలు ఖర్చు



చేయడం జరిగిందని, డంపింగ్ యార్డు నిర్మాణానికి రూ. 6.21 లక్షలు, తడి, పొడి చెత్త సేకరణకు సంబంధించి పంచాయితీలోని ప్రజలకు రూ. 5.13 లక్షలు ఖర్చు చేసి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ నిర్మాణం కోసం రూ. 3.39 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సాధారణ పౌరుని నుండి ధనవంతుల వరకు ఎవరైనా చనిపోతే వారి దహనం నిమిత్తం వైకుంఠరథాన్ని కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు తల్లాడ పంచాయితీలో కోటా యాభై లక్షల రూపాయలతో పక్కా పనులు చేపట్టడం జరిగిందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే ఎన్నికల ముందు మేజర్ పంచాయితీకి రూ. 10 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు రాగా, కొందరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయడంతో దాదాపు రూ. 3 కోట్లకుపైగా పనులు నిలిపివేశారని, పారదర్శకంగా చేపట్టినట్లయితే పనులు పూర్తయి అభివృద్ధి మరింత కనబడేదన్నారు. రూ. 80 లక్షలతో ఇండోర్ స్టేడియం, మరో రూ. 80 లక్షలతో కూరగాయల మార్కెట్, పలు సీసీ రోడ్లు పనులు నిలిపివేశారన్నారు. నూతన ప్రభుత్వాలు నిలిపిపోయిన పనులను స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ద్వారా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అభివృద్ధి చేయడం కోసం తమ వంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఇంత కాలం తనకు సహకరించిన పాలకవర్గానికి అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ అవకాశం ఉంటే మరోసారి పోటీచేస్తానని సంధ్యారాణి ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

# నేలకొండపల్లి స్పెషలాఫీసర్‌గా ఎంపిడివో కే.జమలారెడ్డి బాధ్యతలు

## -32 గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌లు వీరే

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్‌గా స్థానిక ఎంపిడివో కే.జమలారెడ్డి శుక్రవారం ఇక్కడి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కే.జమలారెడ్డికి స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవేందర్, వార్డు మెంబర్ జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం, స్థానిక విలేకరులతో ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ



నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్లను నియమించినట్లు ఆయన చెప్పారు. వివిద గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి, గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, ఆరెగూడెం, కోనాయిగూడెం గ్రామాలకు స్పెషలాఫీసర్‌గా ఎంపిడివో కే.జమలారెడ్డి, చెరువుమాధారం, భైరవునిపల్లి, తిరుమలాపురం, అజయ్‌తండా, రాజారామ్‌పేట గ్రామాలకు స్పెషలాఫీసర్‌గా మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, రాయగూడెం, అప్పలనర్సింహాపురం, బుద్దారం, కట్టుకాసారం, కొంగర గ్రామాలకు స్పెషలాఫీసర్‌గా ఇరిగేషన్ ఏఇ తాళ్ళూరి నరేష్, మంగాపురంతండా, నాచేపల్లి, ఆచార్లగూడెం, సదాశివపురం, కొత్తకొత్తూరు గ్రామాలకు స్పెసలాఫీసర్‌గా మండల డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, రాజేశ్వరపురం, మూటాపురం, కొరట్లగూడెం, శంకరగిరితండా, అమ్మగూడెం గ్రామాలకు స్పెషలాఫీసర్‌గా దేశబోయిన అరుణకుమారి, బోదులబండ, పైనంపల్లి, చెన్నారం, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలకు ఎంపివో సిహెచ్ శివ నియామకమైనారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌లుగా వారు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీల స్పెషలాఫీసర్‌లు అందరు గెజిటెడ్ ఆఫీసర్‌లే కావడం గమనార్హం.




## సర్పంచ్ దంపతు లకు ఘన సన్మానం



*ముదిగొండ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

సర్పంచ్ పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రం ముదిగొండ గ్రామ సర్పంచ్ మందరపు లక్ష్మి, ఎర్ర వెంకన్న దంపతులను ఘనంగా సన్మానించారు. గురువారంతో పదవీకాలం పూర్తి అయినందున శుక్రవారం ముదిగొండలోని నవతేజ ఫంక్షన్‌హాల్‌లో గ్రామ పంచాయితీ పాలక మండలి వీడ్కోలు, విరమణ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సర్పంచ్, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ... 5ఏళ్ళ పదవీకాలంలో సర్పంచ్‌గా తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముదిగొండ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషంగా ఉందని గ్రామానికి తమ వంతుగా సేవ చేసే అదృష్టాన్ని అందించిన ముదిగొండ గ్రామస్తులందరికీ మర్కొసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముదిగొండ గ్రామానికి సేవ చేసే అదృష్టం రావటం గొప్ప విషయమని అది అందరికీ దక్కదని అన్నారు. వారు అందించిన సేవలు, గ్రామంలో చేసిన పనులను గ్రామాభివృద్ధి గురించి గుర్తు చేసుకున్నారు.

# టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మం నగరం లోని నయాబజార్ స్కూల్ ఆవరణ నందు జరుగనున్న తెలంగాణ ప్రోగ్రసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్ )రాష్ట్ర ద్వితీయ విద్యా,వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు వెంగళరావు, పి.జగన్నాధం పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు టిపిటిఎఫ్ మహాసభల బ్రోచర్‌లను స్థానిక ఎంపిడివో కే.జమలారెడ్డి, ఆసంఘం ఉపాధ్యాఉలతో కల్సి ఆవిష్కరించారు. అనంతరం, టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు వెంగళరావు, పి.జగన్నాధం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభల తొలిరోజున జాతీయ పతాకంను ప్రొఫెసర్ కే.లక్ష్మీనారాయణ, టిపిటిఎఫ్ పతాకాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ ఆవిష్కరించనున్నారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, విశిష్ట అతిధులుగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క,



మహాసభలను ప్రొఫెసర్ జగ్‌మోహపన్‌సింగ్, ప్రొఫెసర్ కే.లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారు. అలాగే, ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఉపాధ్యాదర్శిని ప్రధాన సంపాదకులు యం.ప్రకాషరావు సావనీర్ ఆవిష్కరిస్తారని వారు చెప్పారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఘనంగా సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల ఐదేళ్ళ పదవీకాలం పూరి _ అయిన సందర్భంగా శుక్రవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిద గ్రామాల సర్పంచ్‌లకు ఎంపిడివో కే.జమలారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్‌లకు శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి సన్మానించారు. ఈ



సందర్భంగా ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా సర్పంచ్‌లు ప్రజలందరి భాగస్వామ్యంతో గ్రామాలలో అనేక



అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వ అధికారులు సైతం అన్ని విధాల సహకరిస్తూ పరిపాలన వ్యవహారాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన చెప్పారు. గ్రామ సర్పంచ్‌గా ఐదేళ్ళు పదవీ బాధ్యతలతో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం జీవితంలో తీపి గుర్తుగా మిగిలిపోతుందని ఆయన చెప్పారు. సర్పంచ్‌లకు



రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎన్ఎస్‌పి డిఈ మన్మధరావు, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఎంపివో సిహెచ్.శివ, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గావ్ ఛలో, భస్తీ ఛలో అభియాన్ జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

గావ్ ఛలో, భస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలను ప్రజలకు తెలియ చేసేందుకు బిజేపి శ్రేణులు పల్లెలకు వెళ్ళి గడప గడపకు తిరిగి ప్రచారం చేయాలని బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిజేపి కార్యాలయం నందు బిజేపి మండల, బూత్ కమిటీల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులు కాళంగి వెంకటేశ్వర్లు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

## మల్లు నందినికి ఎంపీ టికెట్ ఇవ్వాలి...

*ముదిగొండ,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*



దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినిక ఎంపీ టికెట్ ఇవ్వాలని ముదిగొండ మండల కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ సమావేశంలో మల్లు నందినికి ఎంపీకి టికెట్ ఇవ్వాలని ఇతరులు ఎవ్వరికి ఇవ్వవద్దని తీర్మానించారు. జిల్లాలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మండాలను పొందుతున్న నందినికి ఎంపీ క్రికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు గుడి ఝాన్సీరాణి, జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్ర, నాయకులు వినోద్, వెంకట్రావు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త*

మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ గౌతమ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.





పాఠశాల విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు పెరిగేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో మోనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్న



ఆహారం గురించి అడిగి తెలసుకున్నారు. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు మంచి బోధన అందించాలన్నారు. మద్దులపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయురాలు మాధవి, అంగన్‌వాడీ టీచర్ కనకమ్మలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యం





- ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి
- పోలీస్‌సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం
- ఉత్తమ ప్రతిభ చూపిన వారికి జ్ఞాపికలు
- జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త ఫిబ్రవరి 02:**
పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్‌సిబ్బందికి వ్యక్తిగత క్రమశిక్షణ చాలా ముఖ్యం ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పిలుపునిచ్చారు. నగరంలోని పోలీస్ పేరేడ్ మైదానంలో శుక్రవారం సిటి ఎఆర్ 15రోజుల మొబలైజేషన్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తు శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు సహాయకారిగా ఉండే ఆర్మీ రిజర్వు పోలీస్ విభాగానికి సమస్యను నిలువరించే సమయస్ఫూర్తి ఎంతైనా అవసరం అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెనువెంటనే ఆశ్రయించేది పోలీస్ శాఖని గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాంటి వ్యవస్థలో పనిచేసే సిబ్బంది మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలంటే నిరంతరం శిక్షణ అవసరం అన్నారు. శారీరక వ్యాయామం ఆయుధాల పనితీరు వాటి ఉపయోగాలు స్మార్ట్‌డ్రిల్ అంశాలపై 15రోజులుగా పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రమశిక్షణ ఎంతో నేర్చుకున్నారని వివరించారు. విధి నిర్వహణ అలవర్చుకొని ఆరోగ్యంగా వుండటమే కాకుండా శారీరక మానసిక సమస్యలు దూరం కావడంతోపాటు సామర్థ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. తద్వారా విధి నిర్వహణలో సిబ్బంది ఒకరికొకరు దూరంగా ఉండటం వల్ల సమన్వయం కలిగిఉండటంతో పాటు అధికారులతో పరస్పర సంబంధాలు పెంపొందించుకోవచ్చు అన్నారు. శాఖా పరమైన సమస్యలు తెలుపుకొనేందుకు పోలీస్‌సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం ఎంతో అవసరమన్నారు. పదోన్నతి, ఇంక్రిమెంట్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కారం కావడానికి ప్రభుత్వ రంగ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. మొబలైజేషన్ సందర్భంగా నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్‌సిబ్బందికి కమీషనర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ కెఆర్‌కె. ప్రసాద్‌రావు, ఎఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఎఆర్ ఎసిపీలు నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్‌ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, తిరుపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోట్ల దరఖాస్తు



**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 02:**
ఖమ్మం పార్లమెంట్ స్థానానికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే అవకాశం తనకు కల్పించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేశారు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షీకి దరఖాస్తు అందచేయడం జరిగింది. మూడున్నర దశాబ్దాల పైచిలుకు రాజకీయాలలో అపార అనుభవం ఉన్న తనను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం ఎన్నికల బరిలో నిలవడానికి అవకాశం కల్పించిన ఎడల పోటీ చేయడం జరుగుతుందని దరఖాస్తులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలతోపాటు ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు తన దరఖాస్తును పరిశీలించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో ఉన్నటువంటి సత్సంబంధాలతో టికెట్‌కోసం ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా విలేఖర్లకు తెలిపారు. ఈ మేరకు ఎఐసిసి కార్యాలయ ఇన్‌చార్జ్ కెసి వేణుగోపాల్‌కు తన అనుచరులతో కలిసి దరఖాస్తును అందచేశారు.

# 60 రోజులు.. 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం

- రోజుకు 2.3 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి
- జీఎంకు దిశానిర్దేశం చేసిన సీఎండీ బలరాం





**కొత్తగూడెం, ఫిబ్రవరి 2 – ప్రభాతవార్త:**
దేశ, రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించాల్సిందేనని, దీనికోసం అందరూ సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగాలని సీఎండీ బలరాం ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి పురోగతి, నూతన ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా ఉంటుందని, ఈ నేపద్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిరాటంకంగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా సింగరేణి ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ కేంద్రాలకు తగినంతగా బొగ్గు రవాణా చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకా 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకు కనీసం 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఈడీ కోల్‌మూమెంట్ జే.ఆల్విన్, జీఎం సురేష్, జక్కం రమేష్, దేవేందర్, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్‌లో 21 మంది బాలకార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 2 – ప్రభాతవార్త:**
బాలకార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-10లో భాగంగా 1.1.2024 నుంచి 1.2.2024 వరకు జిల్లా వ్యాప్తంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. జిల్లా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ దాడుల్లో భాగంగా మొత్తం 21 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందన్నారు. ఇందులో ఏడుగురు బాలికలు ఉండగా 14 మంది బాలురు ఉన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాలురు, నలుగురు బాలికలను గుర్తించామని, బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మొతనతం 15 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనపడితే వెంటనే డయల్ 100కి లేదా 1098కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞపినత చేశారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఆర్‌ఎస్సై రమాదేవి, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పీసీలు మల్లికాంబ, శిరీష, రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

- పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణాధికారి కిషోర్



**చంద్రుగొండ, ఫిబ్రవరి 2 – ప్రభాతవార్త:**
పాడిపశువుల పెంపకంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ కిషోర్ సూచించారు. మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధి గ్రస్త పశువులకు వైద్యం అందించారు. కృత్రిమ గర్భాధారణ ద్వారా పుట్టిన దూడలను పరిశీలించారు. కృత్రిమ గర్భాధారణ, లింగనిర్ధారిత వీర్యం ద్వారా ఆడదూడలు పుట్టుట గురించి రైతులకు అవగాహన కల్పించారు. పశువులను నాటు వైదనయం చేయవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఎల్‌వీఎస్ రాంప్రసాద్, సూపర్‌వైజర్ సాయి, గోపాలమిత్రలు యాదగిరి, రాము, నరేష్, అకుల శ్రీనివాసరావు, వెంకటదాసు, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





## కోటి రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఫిబ్రవరి 02, (ప్రభాతవార్త):** ప్రజలు ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని, వారికి పేదలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి,వేంసూరు మండలాలకు చెందిన దాదాపు 110 మందికి పైగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధి దారులకు రూ. 1 కోటి రూపాయలకు పైగా చెక్కులను ఎమ్మెల్యే డా. రాఘమయి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అణతికాలంలోనే ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలలో రెండు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందిన, మరో రెండు గ్యారెంటీలు వారం రోజులలో అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని డా. రాఘమయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆమె అన్నారు. ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఎంతో కష్టపడి గెలిపించుకున్నారని,మీకు ఇష్టమైన రీతిలో ప్రజా పాలన అందించడానికి మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా రాఘమయి అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటి మరియు మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం కింద 64 మంది లబ్ధిదారులకు రూ. 64 లక్షల 7 వేల చెక్కులను మరియు వేంసూరు మండలంలో 51 మంది కళ్యాణ లక్ష్మీ, షాద ముబారక్ లబ్ధిదారులకు రూ. 51 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అ ందజేశారు. వీటితో పాటు మండల పరిధిలోని రేగళ్లపాడు , గౌరిగూడెం పంచాయతీల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను 50 మంది లబ్ధి దారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే రాఘమయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ యోగీశ్వరరావు, ఆర్ఐలు జానిమియా, నరేష్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపిపిలు దొడ్డా హైమావతి, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, షేక్ చాంద్ పాషా, అద్దంకి అనీల్, రఘు, గఫార్, నాగులమీర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు,డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిటిసి ఐరపా కృష్ణారావు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓసీ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

## ఆర్డీవోతో చర్చించిన ఎమ్మెల్యే డా.రాఘమయి



**సత్తుపల్లి, ఫిబ్రవరి 02, (ప్రభాతవార్త):** సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ రైతులకు హామీ ఇచ్చారు. కిష్టారం ఓసీకి కావాల్సి నటువంటి 36 ఎకరాల రెండు కుంటల భూమిని సింగరేణి అధికారులు రైతుల నుండి సేకరించడం జరిగింది. ఇట్టి భూములకు సంబంధించి 50 మంది పైగా భూములు కోల్పోతుండటంతో మాకు ప్రస్తుతం మార్కెట్ ధర కన్నా అధనంగా ప్రభుత్వం వెల కట్టి రైతులను ఆదుకోవాలని కిష్టారం గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌ను కోరడం జరిగింది. ఎంతో విలువైన భూములతో సాగు చేసుకొని జీవిస్తున్న మాకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగింది. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే డా. రాఘమయి కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి కార్యాలయానికి వెళ్లి శుక్రవారం ఆర్డీవోతో రైతుల సమక్షంలో మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరతో కాకుండా రైతులకు వారు కోరుకున్న విధంగా నష్టం పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాఘమయి ఆర్డీవోను కోరడం జరిగింది. సింగరేణికి భూములు ఇచ్చినటువంటి రైతులకు నష్ట పరిహారం విషయం గురించి ఎమ్మెల్యే డా. రాఘమయి సూచనల మేరకు తాను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆర్డీవో నిర్వాసిత రైతులకు, ఎమ్మెల్యేకు చెప్పడం జరిగింది. ఎమ్మెల్యేతో పాటు కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కిష్టారం గ్రామానికి చెందిన భూ నిర్వాసిత రైతులు, ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణ పనులను పరిశీలించిన డీఆర్డీఓ

**కామేపల్లి,ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త ):** కామేపల్లి మండల పరిధిలోని కొమ్మినేపల్లి, కొత్త లింగాల, పాతలింగాల, జాస్తిపల్లి గ్రామ పంచాయితీలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేస్తున్న అంగన్వాడీ టాయిలెట్లను డీఆర్డీవో విద్యాచందన, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## సొసైటీ చైర్మన్‌గా రాఘవరావు



**దమ్మపేట ఏజెన్సీ,ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త):** దమ్మపేట సొసైటీ చైర్మన్‌గా ఎల్లిన రాఘవరావును 10 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దమ్మపేట సొసైటీ చైర్మన్‌గా పనిచేసిన రావు జోగేశ్వరరావు పై ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. బీసివో అవిశ్వాస తీర్మాణానికి శుక్రవారం డిసివో నారపోగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దమ్మపేట సొసైటీ కార్యాలయంలో శుక్రవారం అవిశ్వాస తీర్మాణం నిర్వహించారు. అవిశ్వాస తీర్మాణంలో 10 మంది డైరెక్టర్లు



నాచారం గ్రామానికి చెందిన ఎల్లిన రాఘవరావును ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికతో టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులకు సొసైటీ చైర్మన్ దక్కింది.

డిసివో చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందించి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ పదవి చేపట్టిన ఎల్లిన రాఘవరావు మాట్లాడుతూ తనను సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు గాను డైరెక్టర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ ఎరవులు, పురుగు మందులు సకాలంలో రైతులకు అందేలా కృషి చేస్తానని చెప్పారు. అలాగే సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు . ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఆయనను తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫామ్ సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కేవీ. సత్యనారాయణ, అ త్తులూరి వెంకట రామారావు, ఎర్రగొర్ల రాధయ్య, ఎర్రా వసంతం, దొడ్డా ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, పోతినేని వెంకటరావు మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు నూతన సొసైటీ డైరెక్టర్ ఎల్లిన రాఘవరావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మురళీ కృష్ణ రైస్ మిల్‌ను తనిఖీ చేసిన డిఎస్‌వో



**దమ్మపేట ఏజెన్సీ,ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త):** దమ్మపేటకు చెందిన మురళీ కృష్ణ రైస్ మిల్‌ను శుక్రవారం జిల్లా పౌర సరఫరాల అధికారిణి రుక్మిణి దేవి తనిఖీ చేశారు. దమ్మపేట, మందలపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు రైస్ మిల్‌లో 75 ధాన్యం బస్తాను మర పట్టించడానికి ఇవ్వగా, బియ్యం 50 కిలోలు రావాల్సి ఉండగా, కేవలం 35 కిలోలు రావడంతో రైతులు రైస్ మిల్ యజమానిని నిలదీయడం జరిగింది. దీనిపై యజమాని పట్టించుకోకపోవడంతో రైతులు స్థానిక తహసీల్దార్‌కు, జిల్లా రెవెన్యూ అధికారులకు కొండపల్లి కృష్ణమూర్తి, తదితర రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు మేరకు డిఎస్ఓ రుక్మిణిదేవి రైతుల సమక్షంలో రైస్‌మిల్‌ను తనిఖీ చేశారు. రైస్ మిల్‌పై చర్యల నిమిత్తం నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేస్తున్న మురళీ కృష్ణ రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.